[అది ఒక్క ఆఫీసు. అన్ని ఆఫీసుల్లాగే కుర్చీలు, బల్లలు, ఫైళ్ళూ, ఫర్నీచరుతో ఎకద్వందిగా ఉంటుంది. స్టేజి మధ్యలో ద్వారం ఉంటుంది. ఆఫీసరు గదికి ఆ ద్వారం గుండా ప్రవేశం. ద్వారానికి ఎడమ ప్రక్క— ప్రేక్షకులకు ఎదురుగా—స్టెనో సీటు ఉంటుంది. టేబిల్ మీద ఫైళ్ళు మొదలైనవీ, ట్రేలూ, పేపర్లూ ఉంటాయి. టేబిల్ ఒక కార్నరులో 'స్టెనో' అనే పేరు ప్లేట్ ఉంటుంది. స్టెనో సీటుకి రెక్టాంగిల్‌లో మరో సీటు ఉంటుంది. దానిమీద ఫైళ్ళూ చిందరవందరగా ఉంటాయి. ఆ సీటుకి ఎదురుగా, ఆఫీసు బాగానికి కుడివైపు, విశ్రాంతి చెందిన సీటు. [illegible] మీద కొన్ని ఫైళ్ళు, కాలింగ్‌బెల్, ఫోను ఉంటాయి. ఆ సీటుకి కొంచెం ప్రక్కకి [illegible] ... ఫోటోలు [illegible] ఉంటాయి. [illegible] కనిపిస్తుంది ]

( తెర లేస్తుంది. )

[సమయం ఉదయం పది గంటలు. ఎకౌంటెంటు ఇంటి నుండి వస్తాడు. అతని పేరు వెంకటస్వామి. వయస్సు ఏభయి దాటుతుంది. గ్లాస్కో పంచె, లాల్చీ, కళ్ళద్దాలు — మనిషి చాలా శుభ్రంగా కనిపిస్తాడు. తెచ్చిన గొడుగూ, ఫ్లాస్కూ తన సీటు దగ్గర జాగ్రత్తగా ఉంచుతాడు. కుర్చీలో కూర్చుని, సొరుగులో దాచిన చిన్న సైజు వెంకటరమణ మూర్తి ఫోటో తీసి *టేబిల్ మీద ఉంచుతాడు. లాల్చీ జేబులో పువ్వులు తీసి* పూజ చేస్తాడు.]

వెంకటస్వామి : కౌసల్యా సుప్రజా రామా ... పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నర శార్దూల ... కర్తవ్యం

| ఇందులోని పాత్రలు: |
| --- |
| వెంకటస్వామి |
| నాగభూషణం |
| రాంబాబు |
| నరసయ్య |
| పిచ్చయ్య |
| లక్ష్మి |

దైవ మాహ్నికమ్.

[మరో గుమాస్తా రాంబాబు ఈల వేసుకుంటూ వస్తాడు. వయస్సు పాతిక సంవత్సరాలు. ఖరీదైన బట్టలు, హిప్పీ క్రాపూ — ఎక్కువ స్టైల్‌గా ఉంటాడు. వెంకటస్వామికి ఎదురుగా ఉన్న సీటే అతనిది. కళ్ళకున్న గాగుల్సు, చేతిలో సినిమా మేగజైన్లూ టేబిల్ మీద ఉంచుతాడు. జేబులో దువ్వెన తీసి తల దువ్వుకుంటాడు. అతనికి ఆలోచన తక్కువ. దుడుకుతనం ఎక్కువ ]

వెంకటస్వామి : (రాగయుక్తంగా) ఏడుకొండలవాడా! వెంకటరమణా! వడ్డికాసులవాడా! అంతా నీ దయ. తెల్లారింది. నా *బతుకులు తెల్లారటానికి నీ సాయం* కావాలి, తండ్రీ!

రాంబాబు : ( సినిమా పాట పాడుకుంటాడు. ) నాకి రేవుకాడ నీ షోకు — చూడగానే జిల్లంది నాకు — ఇలా రాసి పెట్టి ఉన్నాది మనకు —మంగమ్మా ...

వెంకటస్వామి : ( రాగం తీస్తూ ) రాంబాబూ! ఇది నాకి రేవు కాదు. ఆఫీసు. ఆ పాడు పాట ఆపు, తండ్రీ! పూజ చేసుకుంటున్నాను.

రాంబాబు : గురువుగారూ! ఆఫీసరు వస్తే పాడుకోవటానికి వీలుండదు కాబట్టి నన్ను పాడుకోనివ్వండి. ( హమ్మింగ్ వినిపిస్తుంది. )

వెంకటస్వామి : ( రాగంతో ) కర్మ. కర్మ ... వెంకటరమణా! గోవిందా! దబ్బిచ్చుకోలేని గోచీ గాళ్ళని, దండాలు పెట్టే దరిద్రుల్ని పంపకుండా — గొప్పోళ్ళి, మనీపర్సు ఉన్న వాళ్ళని పంపించు. రోజూ నీ హుండీ ఎలా నిండుతుందో, అలాగే నాకూ పూర్తిగా కాకపోయినా సగమయినా జేబులు నిండునట్టు చల్లగా దీవించు, తండ్రీ ...

రాంబాబు : అన్యాయం, గురువుగారూ! మరీ పచ్చిగ్గా డైరెక్ట్‌గా దేవుణ్ణి అడిగేస్తున్నారు.

వెంకటస్వామి : ( మామూలుగా ) చూడు, రాంబాబూ! డైరెక్ట్‌గా అడగకపోతే ఆ దేవుడికెలా తెలుస్తుంది? మధ్యలో వంద మంది పూజారు లుంటారు. మనం ఇన్‌డైరెక్ట్‌గా అడిగితే ఆ దేవుడి చెవిలో పడనివ్వరు. అందుకని — తప్పయినా, ఒప్పయినా దేవుణ్ణి పచ్చిగ్గా డైరెక్ట్‌గా అడగటం మంచిది. అయినా, నీ సర్వీసంతా కలిపి నా కాజావలో లేవంత లేదు. ఇవన్నీ నీకు అర్థంకావు.

రాంబాబు : ఆల్‌రైట్, గురువుగారూ! నా తరపున కూడా ఆ దేవుణ్ణి రిక్వెస్టు చేయండి. అసలే జేబులో డబ్బుల్లేవు. పైగా కొత్త సినిమా వచ్చింది. ఫస్ట్ డే ఫస్ట్ షో చూడకపోతే నాకు నిద్ర పట్టదు. ( మేగజైన్సు తిరగేస్తూ ఉంటాడు. )

వెంకటస్వామి : చలపతీ! ఈ కాలం పిల్లలకి బొత్తిగా డబ్బు విలువ తెలీదు. దేవుడి మహిమ అంతకంటే తెలీదు. అపరాధం.. మన్నించు (చెంపలు వేసుకుంటాడు. )


రాంబాబు : ( మళ్ళీ పాట అందుకుంటాడు. ) వెన్నెల రేయీ — ఎంతో చలి చలి — వెచ్చని దానా — రావే మరీ మరీ ...

[ఆఫీసరు వస్తాడు. పేరు నాగభూషణం. అతని వయస్సు ఏభయి దాటిందని ఎవరూ ఊహించలేరు, సూటులో చాలా ఠీవిగా కనిపిస్తాడు. ముఖంలో నవ్వు ఉండదు. చేతిలో బ్రీఫ్ ఉంటుంది. అతను ద్వారం దగ్గర నిలబడి — వెంకటస్వామిని, రాంబాబుని కొన్ని క్షణాల నుండి గమనిస్తున్నాడు. అతన్నిమాత్రం ఎవరూ గమనించరు.

వెంకటస్వామి నిశ్శబ్దంగా కళ్ళు మూసుకుని దేవుణ్ణి ధ్యానిస్తాడు. నాగభూషణం అతనికి ఎదురుగా నిలుచుంటాడు. అది చూసి రాంబాబు పాట ఆపి, ఫైళ్ళలోకి తల దూర్చుతాడు. రెండు క్షణాల తరవాత వెంకటస్వామి తన కంటద్దాలలోంచి పైకి చూస్తాడు, ఆఫీసర్ని చూసి కంగారుగా ఫోటో దాచి — 'నమస్కారం, సార్' అని లేచి నిలబడతాడు.]



# లంచం



-శ్రీరాజ్

నాగభూషణం : తమరి పూజ పూర్తి కాలేదా, వెంకటస్వామి గారూ?

వెంకటస్వామి : చిత్తం ... ఇప్పుడే ... అదే మీ రొచ్చే ముందు మొదలెట్టాము, సార్!

నాగభూషణం : ( కోపంగా ) చాలించండి. అసలు ఆఫీసంటే ఏమిటి? పవిత్రమైన దేవాలయం. ఈ దేవాలయంలో పని చేయడమే దేవుణ్ణి పూజించడం అవుతుంది. వర్కీజ్ వర్షిప్. పూజ కాదు— పని చేస్తే దేవుడు మిమ్మల్ని మెచ్చుకుంటాడు.

వెంకటస్వామి : చిత్తం. పొరపాటు జరిగింది. క్షమించండి.

నాగభూషణం : ( రాంబాబు దగ్గరికి వెళ్ళి ) మిస్టర్ రాంబాబూ! ఇప్పుడేదో పాట పాడావు. ఏదీ? మళ్ళీ ఓ సారి వినిపించు. వినాలని ముచ్చటగా ఉంది.

రాంబాబు : అబ్బే! ... నాకు పాటలు రావండీ ... ( నీళ్ళు నములుతాడు. )

నాగభూషణం : వచ్చు, మిస్టర్, చాలా చక్కగా పాడగలవు. నా కిప్పుడే తెలిసింది. ఊఁ ... పాడు.

రాంబాబు : ఒట్టండీ. అసలు ... నాకు...కాదు, కాదు, నేను పాడితే మీరు ...

నాగభూషణం : వినగలను. నీ కా అనుమానం వద్దు. ఊఁ, పాడు. ఇందాక పాడిన పాటే పాడు.


రాంబాబు : తప్పదంటే పాడతాను, సార్ ... ( వణుకుతూ ) వెన్నెల రేయీ — ఎంతో చలి చలీ — వెచ్చని దానా — రావే మరీ మరీ... మరీ మరీ ... మరీ ...

నాగభూషణం : స్టుపిడ్. స్టుపిడ్. నీ కింకా వెన్నెల రేయిలా ఉందా? చలిగా ఉందా? అలా బయటకు వెళ్ళి చూడు. చలిగా ఉందో, వేడిగా ఉందో తెలుస్తుంది. ప్రతి మనిషి జీవన ప్రవంతిలో కలిసిపోయి, క్షణం తీరిక లేక [illegible]

## వివాహములు

అధునాతన, సనాతన, వర్ణాంతర, కులాంతర, మతాంతర, సాంఘిక, సాంస్కృతిక వివాహములు మన రాష్ట్రంలోగాని, భారత దేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనైనా కావలసిన యువతీయువకులు, పెళ్ళిళ్ళు చెయ్యాల్సిన పెద్దలు మా సంస్థలో సభ్యులుగా చేరండి. వివరములకు :

MARRIAGE LINKS,
Patamata, VIJAYAWADA-6,
Phone: 86-358.




## దీర రోగులకు ఉత్తమ సిద్ధవైద్యం!



నరముల బలహీనత, ధాతుపుష్టి యవ్వన శక్తి, హెర్నియా, చర్మ వ్యాధులకు మాకు వ్రాయండి. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ వైద్యం. రండి.

డా॥ వి. కుమారస్వామి దేవర,
మార్వాడి గుడి దగ్గర, ఫోన్: 561, తెనాలి.
బ్రాంచి: 9. డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17




తున్నాడు. మరి నువ్వో? తిరిగ్గా పాటలు పాడుకుంటున్నావు.

రాంబాబు : ఎక్స్యూజ్మీ, సార్!

నాగభూషణం : నో ఎక్స్యూజ్. కష్టపడాలి. పనిచేయాలి. టైమ్‌కి రావాలి... ఆఫీసంటే రిక్రియేషన్ క్లబ్ కాదు. ఇలాంటి వెర్రి వేషాలు మరోసారి వేస్తే ఇంటికి పోతావు. బీ కేర్‌ఫుల్.

రాంబాబు : ఎస్సార్.

(నాగభూషణం తన గదిలోకి వెళుతూ, గోడ గడియారం వైపు చూస్తాడు. అది సరిగ్గా నాలుగు గంటలు చూపుతుంది. అతను వెనక్కి తిరుగుతాడు.)

నాగభూషణం : నరసయ్యా! (వెంకటస్వామి కాలింగ్ బెల్ కొడతాడు. నరసయ్య పరుగెత్తుకు వస్తాడు.)

(నరసయ్య ఆఫీస్ ప్యూన్. వయసు ముప్ఫైయికీ, నలభైయికీ మధ్య. ఖాకీ యూనిఫారంలో ఉంటాడు. మనిషి చాలా హుషారుగా ఉంటాడు. అతని మాటల్లో ఎక్కువగా 'మామూలుగా' అనే పదం వినిపిస్తుంది.)

నరసయ్య : ఆయ్ ... సెలవియ్యండీ? (నాగభూషణం ముందుకి వెళ్ళి, చేతులు కట్టుకుంటాడు.)

నాగభూషణం : ఇప్పుడు టైమెంతయింది?

నరసయ్య : మామూలుగా నా కాడ వాచీ లేదండి.

నాగభూషణం : నీ నెత్తిమీదున్న వాచీ చూసి చెప్పరా?

నరసయ్య : (గడియారం చూస్తాడు.) ఆయ్ ... మామూలుగా నాలుగు గయిందండీ.

నాగభూషణం : వెంటనే తలుపులు మూసి, తాళాలు వేయ్.

నరసయ్య : మామూలుగా నాలుగు గంటలకి తాళాలేస్తానుకోండి. కానీ, ఇప్పుడు నాలు గవలేదండి ... మామూలుగా అది పనిచెయ్యక తప్పు చూపెడుతుందండీ.

నాగభూషణం : తప్పుడు రాస్కెల్! అది తప్పు చూపెడుతుందని ఎందుకు ఊరుకున్నావు?

నరసయ్య : మామూలుగా మన రాంబాబుగారితో చెప్పానండీ. ఆ బాబుగారేమో? ...

రాంబాబు : కొటేషన్స్‌కోసం ఎక్కౌంటెంటుగారు పెండింగ్‌లో ఉంచారండి.

వెంకటస్వామి : మనకింకా కొన్ని కొటేషన్సు రావాలండీ.

నాగభూషణం : ఏం, అనుకున్న వాళ్ళ దగ్గరనించి రాలేదా? ఏవో కారణాలు చూపించి, నా నోరు నొక్కకండి. ఐ కాంట్ టాలరేట్. ఈ రోజే గడియారం బాగు చేయించండి. రేపటినించి అది కరెక్ట్ టైమ్ చూపించాలి. అంతే!

వెంకటస్వామి : చిత్తం.

నాగభూషణం : (స్టెనో సీటు వేపు చూస్తాడు.) నరసయ్యా! స్టెనో రాలేదా? టైమ్ పదిన్నర అయింది. అసలు ఆమె రోజూ టైమ్‌కి వస్తోందా?

వెంకటస్వామి: ఎక్కడొస్తుంది, సార్? రావటానికి, పోవటానికి ఆమెకి ఫలానా టైమని తెలీదు కాబోలు.

రాంబాబు : తెలిసినా, ఆమె టైమ్‌కి రాలేదు, సార్!

నాగభూషణం : ఏం, ఎందుకని?

రాంబాబు : మీతో చెప్పకూడదు, సార్! (ఆగి) స్టెనో గారికి ఓ బాయ్ ఫ్రెండ్ ఉన్నాడు. అతనితో తిరగటానికే ఆమె గారికి టైమ్ చాలదు, సార్!

నాగభూషణం : నాన్సెన్స్. అది ఆమె వ్యక్తిగత విషయం. ఎవరితో ఎలా తిరిగినా నా కనవసరం. ఎవరైనాసరే టైమ్‌కి ఆఫీసులో ఉండాలి.

నరసయ్య : ఆయ్ ... మామూలుగా అమ్మాయిగారు టైమ్‌మీదే వస్తారండి. ఈ రోజేదో పనుందని ఆళ్ళ తమ్ముడితో కాలేజీ కెళుతున్నట్లు నాతో చెప్పారండీ. మామూలుగా ఆ అమ్మాయిగారు ఎవరితోనూ తిరగరండీ.

రాంబాబు : ఏ వోయ్! అయితే, నేనే అబద్ధం చెప్తున్నానంటావా? చాలాసార్లు నా కళ్ళతో ఆ ఇద్దర్నీ చూశాను.

నాగభూషణం : ఎన్నోసార్లు నా కళ్ళతో మీ అందర్నీ చూస్తున్నాను. పనిచేయకుండా ఊరికే జీతాలు తీసుకుంటున్నారు. పొల్లు కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు. సిన్సియర్‌గా మీలో ఎవరూ నాలుగ్గంటలు మించి పనిచేయడం లేదు. అంటే? మన ఆఫీసులో రోజూ పన్నెండు గంటలు వృధాగా పోతున్నాయి. దేశంలో ఉన్న ఆఫీసులన్నీ లెక్కలోకి తీసుకుంటే — మనం రోజుకి పదేళ్ళు వెనక్కి పోతున్నామని లెక్క తేలుతుంది. మన దేశంలో ప్రగతి లేదు. మనం పురోగమించడం లేదు. కొన్ని శతాబ్దాలు వెనక్కి జారిపోతున్నాం. అమెరికా వాళ్ళు, రష్యా వాళ్ళు పోటీలు పడి, శతాబ్దాల ప్రగతి రోజుల్లో చూపిస్తుంటే, మనం రోజుకి కొన్ని శతాబ్దాలు వెనకబడిపోతున్నాం. దిసీజ్ డిస్గ్రేస్‌ఫుల్.

రేపొద్దుట కొత్త ఆఫీసరుగా లొస్తే, నేనేం సమాధానం చెప్పాలి? ఈ ఆఫీసులో డిసిప్లిన్ లేదని, డివోషన్ లేదని, సిన్సియారిటీ లేదని, సీరియస్‌నెస్ లేదని, సెంటిమెంట్సు లేదని, రెస్పాన్సిబిలిటీ లేదని, రెస్పెక్ట్ లేదని — అతను ఆక్షేపిస్తారు. నా అధికారంతో [illegible] పోయిందని [illegible] (చిరాగ్గా) [illegible] బాధ్యత లేదు. చెప్ప[illegible] పని చెయ్యరు. (ఆగి) [illegible] వస్తే, నాకు [illegible].

నరసయ్య : ఆయ్ ... చెప్తానండీ. (నాగభూషణం చేతిలో బ్రీఫ్ తీసుకుని, ఆఫీసరు రూమ్‌లోకి నడుస్తాడు.)

నాగభూషణం : నా ముఖంలో ఏముందని చూస్తారు? పని చేయండి. ఆఫీసరుగాడు ఏదో వాగాడని తిట్టుకోకుండా, మీ రెంత వరకు మీ వృత్తికి న్యాయం చేస్తున్నారో నిదానంగా ఆలోచించండి. (విసురుగా తన గదిలోకి వెళ్ళిపోతాడు.)

వెంకటస్వామి : ( తిరిగ్గా సీట్లో కూర్చుంటూ ) వెధవకి సీటు మారగానే సిన్సియారిటీ వచ్చేస్తుంది. ఊకదంపుడు లెక్చర్లు దంచుతాడు. ఆ కొత్తాఫీసరు వస్తే, పుటబాల్లా మళ్ళీ మన మధ్యకే వస్తాడు. అబ్బబ్బా! ఏంమాటలూ? ఏంబడాయీ? అసలయిన ఆఫీస రెవడూ వీడిలా "పని — ప్రగతి' అని డంబాలు పలకడు.

రాంబాబు : ఏ. సి. రూమ్‌లో, ఫోమ్ కుర్చీ మీద కూర్చోగానే ఎక్కడలేని డాబూ మన దొరగాడికి వచ్చేస్తుంది. ( సీట్లో నుంచి లేస్తాడు. ) గురువుగారూ! నాకు నిజంగా ఒళ్ళు మండిందండి. ఎడా పెడా రెండు చెంపలు వాయించేద్దా మనుకున్నాను. అఫ్‌కోర్స్ కంట్రోల్ చేశాను. లేకపోతే ఆఫీసరుగాడు నా కాళ్ళమీద పడేవాడు.

వెంకటస్వామి : అదేనయ్యా, మా కుర్రోళ్ళతో వచ్చిన చిక్కు. ఏ ధైర్యమూ లేకుండా ఆతను అలా మాట్లాడగలడా? ఆతణ్ణి అంటే, నీ ఉద్యోగం ఊడబీకి కటకటాల వెనక్కి పంపిస్తాడు.

రాంబాబు : ( నిరుత్సాహంగా ) మనం చీవాట్లు తినడం తప్పదంటారా?

వెంకటస్వామి : తప్పదని నే నెందు కంటాను? ఎస్సార్ అంటూనే ఎసరు పెట్టు. వీలుంటే గోతిలో తోయ్. వినయం చూపించి, విషాన్ని తినిపించు. అంతేగాని, తొరుష పడితే లాభం లేదయ్యా.

రాంబాబు : ( వెంకటస్వామి దగ్గరకు వచ్చి, నెమ్మదిగా అడుగుతాడు. ) గురువుగారూ! ఆ కొత్త ఆఫీసరు ఇంక రాడా అండి?

వెంకటస్వామి : ఎందుకు రాడు? ఈ రోజో రేపో ఆ మొగుడు వస్తాడు. ఈ వెధవ కుక్కిన పేనులా పాత పోస్టులో పడ తాడు. అప్పుడు వీడి డ్యూటీ ఫ్యాన్‌లా ఫోన్ కాల్స్ అందుకోవడమే.

రాంబాబు : మంచి కబురు చెప్పారు. థాంక్యూ, గురువు గారూ! ( తన సీట్లో కూర్చుంటాడు. ) ( వెంకటస్వామి కాలింగ్ బెల్ కొడ తాడు. లోపలినించి వరనయ్య వస్తాడు. )

వరనయ్య : ఎక్కవుంటుబాబూ! తమరు పిలిచారా?

వెంకటస్వామి : అవును. ( కళ్ళద్దాలు సర్దుకుంటూ ) నిన్న మామూలుగా నువ్వు 'మామూ' లెంత వసూలు చేశావు?

వరనయ్య : ఏదో, బాబూ! బీదా పరక గాళ్ళం. ఏదో మామూలుగా మందు నీళ్ళకి సరిపోయింది వచ్చిందండి.

వెంకటస్వామి : ఆ నీలుగు కట్టిపెట్టి, ఎంత సంపాదించావో చెప్పరా?

వరనయ్య : ( తల గోక్కుంటాడు. వేళ్ళు లెక్క చూసుకుంటాడు. ) ఎక్కవుంటు బాబూ! పావలా తక్కువ పాలు గొచ్చిందండి.

వెంకటస్వామి : అందులో అర్ధ వాటాలు ఇటు నడేయ్.

వరనయ్య : అదేం బాబూ? నా దాంట్లో వాటా అన్నారి


రేడియోలో మీరు అందరూ వింటూన్న

# రామాయణం

( 2 సంపుటాలు — వెల : 15/- రూ. )

విడుదలైన మొదటి సంపుటం దొరుకు చోట్లు:

విశాఖ — బుక్ సెంటర్; కాకినాడ — సుదిత; ఏలూరు — లలిత & కో;
బందరు — మినర్వా బుక్ డిపో; గుంటూరు — లలిత & కో; నవోదయ;
బెజవాడ — స్టూడెంట్ బుక్ సెంటర్, నవోదయ, సాహిత్యనికేతన్.

భారత ప్రచురణలు, విజయవాడ-2 (లిస్టు కార్డు వ్రాయండి)





మీ చర్మాన్ని నిర్మలంగానూ అందమైనదిగానూ ఉంచుకోండి.

కలుషితమైన రక్తం వల్ల చర్మంపై మొటిమలూ, పుళ్ళూ మొదలైనవి ఏర్పడతాయి. వీటిని సాఫీతో నివారించండి. కలుషితమైన రక్తాన్ని శుద్ధిపరచి, చర్మాన్ని శుభ్రపరచే గుణం సాఫీలో ఉంది




రక్తాన్ని శుద్ధిపరిచేది

సాఫీ Hamdard

రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చర్మాన్ని నిర్మలంగా వుంచుతుంది.

తమరు ఎప్పుడూ అడగలేదే?

వెంకటస్వామి : ఇప్పు డడుగుతున్నానోయ్.

నరసయ్య : అయితే, ఈ రోజు మంచి మీ దొంట్లో నాకూ వాటా దొరుకుతుందన్న మాట.

వెంకటస్వామి : ఒరేయ్ ... వాగుడు కట్టిపెట్టి, ముందర్ధరూపాయి ఇవ్వు. నిన్న సాయంత్రం నా దగ్గరికి వచ్చాడే ఓ కుర్రోడు — అతని దగ్గర అర్ధ రూపాయి తీసుకున్నావట.

నరసయ్య : అవును, బాబూ! ఆఫీసులోకి రావాలంటే— ఎవరైనా సరే అర్ధో పరకో ఇవ్వాల్సిందే! మామూలుగా ఆ బాబు కాడా మామూలు లాగే చేశాను.

వెంకటస్వామి : మంచిపని చేశావ్ ... వాడు మా బావమరిదోయ్.

నరసయ్య : ఆ బాబు కాడ అలాగ బోర్డు రాసి లేదండీ.

వెంకటస్వామి : ఇప్పుడు నేను చెబుతున్నానుగా.

నరసయ్య : మరి ఏ న్నేం చేయమంటారు?

వెంకటస్వామి : మావా డిచ్చిన డబ్బులు తిరిగి ఇమ్మంటాను.

నరసయ్య : ఇప్పుడు నా కాడ డబ్బుల్లేవండి.

వెంకటస్వామి : అయితే, నీ ఎకౌంటులో అర్ధ రూపాయి రాస్తాను.

నరసయ్య : అదేటి, ఎక్కడుంటు బాబూ? నిన్నటి దియ్యమంటే ఈరోజెలాగ వస్తాది? నిన్న తాగింది ఈ రోజు కడుపులో ఉందా? ఉంటే, ఏడాది కొకసారే ఫుల్‌గా తాగేద్దును.

వెంకటస్వామి : ఒరేయ్, నరసయ్యా! డబ్బు దగ్గర మొహమాటా లొద్దురా. నీ ఎకౌంటులో వేస్తున్నాను.

నరసయ్య : ఎలాగో చెయ్యండి. మామూలుగా ఆ చేత్తోనే ఇంకో రూపాయి కూడా ఇప్పించండి. మీ దయవల్ల మామూలుగా నోరు దడుపుకుంటాను.

వెంకటస్వామి : నో ... ఇవ్వను.

రాంబాబు : నరసయ్యా! ఇలా రావోయ్.

(నరసయ్య రాంబాబు దగ్గరికి వెళతాడు. వెంకటస్వామి ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసుకుని తాగుతాడు.)

నరసయ్య : ఏం బాబూ? మీ బావమరిదికాడ కూడా డబ్బులు తీసుకున్నా నేమిటి?

రాంబాబు : ఏం కాదోయ్, ఆఫీసరు ముందు నన్ను ఫూల్ని చేయాలని కదూ, ఆ అమ్మాయిని వెనకేసుకు వచ్చావు?

నరసయ్య : మామూలుగా మన పని మనం చూసుకోవాలండీ. మామూలుగా ఒకరి విషయాలు మరొకరి కెందుకు? మామూలుగా పట్టించుకోకూడదు. పోనీ, మీకు పట్టించుకోవాలని బుద్ధి పుట్టిం దనుకోండి. మామూలుగా ధైర్యంగా ఎన కో మాటా, ముందో మాటా మాటాడకుండా కుండ బద్దలు కొట్టేసినట్టు, మామూలుగా అమ్మాయిగార్ని నిలదీసి అడగండి. మీరు మామూలుగా ఆడా ఈడా తో తిరుగుతున్నా రెందుకూ? మామూలుగా ...'

రాంబాబు : (విసుగ్గా) మామూలుగా ... మామూలుగా ... వెధవకి మామూళ్ళు తీసుకొని 'మామూలు' అలవాటైపోయింది.

నరసయ్య : బాబూ! మామూలుగా మాలాటోళ్ళం దేవుడి ప్రసాదం కోసం చేతులు చాపి అడుక్కుంటాం. మామూలుగా తమరులాటోళ్ళు దేవుణ్ణీ, దేవుడి గుడిని అమాంతం మింగేస్తారు. మామూలుగా అరాయించేసుకుంటారు.

రాంబాబు : చూశారా, గురువు గారూ! వీ డెలా దెబ్బ కొడుతున్నాడో?

నరసయ్య : ఎక్కడుంటు బాబూ! మిమ్మల్ని అనాలని అనలేదండోయ్. నన్ను అన్నవాళ్ళనే అన్నాను.

వెంకటస్వామి : రాంబాబూ! వాడితో ఆర్గ్యుమెంటెందుకు? వడు తాగి లేడు. అందుకే పెద్ద విషయాలు మాట్లాడుతున్నాడు.

రాంబాబు : అసలు ఈ ఆఫీసులో సుపరింటెండెంటుకి, బంట్రోతుకి తేడా లేదండీ.

నరసయ్య : అమ్మాయిగా రంటే మీ కెంత ఇదో నాకు తెలుసు. అందుకే అమ్మాయి గారు ఎవరో అబ్బాయితో తిరగడం మీ కిష్టం లేదు. చాటుగా ఏదో కోపంగా మాటాడతారు గాని, అమ్మాయి గారి ముందు పొగడ్తలు మొదలెడతారు. ఏదైతేనే మామూలుగా రెండు నాలికల్లా...'

రాంబాబు : నోర్ముయ్యవోయ్.

వెంకటస్వామి : అదిగో ఆ పేపిలు పట్టు. ఒరేయ్, నరసయ్యా! బయటికి వెళ్ళు.

రాంబాబు : పెద్ద గవర్నరులా మాట్లాడతాడు.

నరసయ్య : పట్టేవ్వాయిగాణ్ణి, బాబూ! (వెళ్ళిపోతాడు.)

వెంకటస్వామి : రాంబాబూ! వాడితో పొరపాటున కూడా ఆర్గ్యుమెంట్సు పెట్టుకోవద్దు. ఎందుకో తెలుసా? నీ బలహీనత వాడికి బాగా తెలుసు. లక్ష్మిని నువ్వు కావాలనుకుంటున్నావని వాడు పసిగట్టాడు. వాణ్ణి మంచి చేసుకుంటేనే నీ ప్లాను సక్సెస్ అవుతుంది.

రాంబాబు : అలాగే, సార్! మీరు కోపరేషన్ ఇస్తాలే గాని ఆ అమ్మాయిని నిమిషాల్లో లొంగదీస్తాను. ఉద్యోగం చేసే అమ్మాయిల్ని డబ్బుతో ఇట్టే కొనవచ్చు, గురువుగారూ!

(సైనో లక్ష్మి ఆటరా బాదరాగా వస్తుంది. ఇరవై రెండేళ్ళుంటాయి. చాలా అందమైన అమ్మాయి. సాధారణమైన అలంకరణ. చేతిలో టిఫిన్ బాక్సూ, చిన్న గొడుగూ ఉంటాయి. వస్తూనే వెంకటస్వామికి గుడ్ మార్నింగ్ చెబుతుంది. తన సీట్లో కూర్చొని టిఫిన్‌బాక్సూ గొడుగూ టేబిల్ సొరుగులో దాస్తుంది.)

రాంబాబు : గుడ్ మార్నింగ్ టూ యూ.

లక్ష్మి : గుడ్ మార్నింగ్.

వెంకటస్వామి : 'లక్ష్మి రాలేదా? వై ఈజ్ షి లేట్? ఇది ఆఫీసా? రిక్రియేషన్ క్లబ్బా? బజార్లో చక్కర్లు కొట్టి వస్తే లాభం లేదు' అని ఆఫీసరు గారు నీ మీద రుసరుస లాడి రమ్మాయ్!

లక్ష్మి : పనుండి, మా తమ్ముడితో కాలేజీకి వెళ్ళానండీ.

రాంబాబు : ఇష్టం వచ్చినట్లు వాగాడు. నాకు నిజంగా ఒళ్ళు మండింది. ఎడా పెడా రెండు చెంపలు వాయించేద్దా మనుకున్నాను. గురువుగారు వద్దన్నారు.

వెంకటస్వామి : అమ్మాయ్! ఆఫీసరుగారు రాగానే నిన్ను కనబడమన్నారు.

లక్ష్మి : అలాగేనండీ. వెళ్ళి కనిపిస్తాను.

రాంబాబు : ధైర్యంగా వెళ్ళండి. మిమ్మల్ని ఏమైనా అంటే నాతో చెప్పండి. ఎడా పెడా రెండు చెంపలు వాయించేస్తాను.

(లక్ష్మి చిన్నగా నవ్వి, ఆఫీసరు రూమ్‌లోకి దారితీస్తుంది.)

వెంకటస్వామి : (రాంబాబు దగ్గరికి వచ్చి) రాంబాబూ! నీ బ్యూటీఫుల్ యంగ్ విడోలో ఏదో మార్పు కనిపిస్తుందయ్యా.

రాంబాబు : అవును, గురువుగారూ! అమ్మాయి చాలా అందంగా కనిపిస్తుంది.

వెంకటస్వామి : ఆడదానికి ఎక్కువ అందం ఇచ్చేది ఏమిటి?

రాంబాబు : చీర.

వెంకటస్వామి : ఇంకా నయం. చీర లేకపోతే అందం అన్నావు కాదు ... దీపశిఖ లాంటి బొట్టు. ఈ రోజు లక్ష్మి బొట్టు పెట్టుకుందయ్యా! అంటే?

రాంబాబు : (ఆశ్చర్యంగా) ఆఁ బొట్టు పెట్టుకుందా?

వెంకటస్వామి : అవును. అంటే? ఎవడో గిరీశం నీ బ్యూటీ ఫుల్ యంగ్ విడోని ఎగరేసుకు పోతున్నాడు.

రాంబాబు : నిజమా, గురువుగారూ?

వెంకటస్వామి : పచ్చి నిజం. ఎవడో కుర్రాడితో ఆరగడం నువ్వు చూశా నన్నావుగా. వాడే ఆ గిరీశం కావచ్చు.

రాంబాబు : నాకు తెలుసు, గురువుగారూ! రెండు రోజులు సెలవు పెట్టినప్పుడే అనుకున్నాను, ఇలాంటిదేదో జరుగుతుందని. అనుకున్నట్టే జరిగింది.

వెంకటస్వామి : జరిగిన దాని గురించి విచారించకయ్యా. ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనే ఉద్దేశం నీకు లేదు కదా? మరేదో ఉద్దేశం ఉందన్నావు. అదేదో కానియ్!

రాంబాబు : నే నింక ఊరుకోను, గురువుగారూ!

వెంకటస్వామి : ఊరుకోవద్దు. విజృంభించు. (సీట్లో కూర్చుంటాడు.) రాంబాబూ! ఆ అమ్మాయంటే నాకు పరమ అసహ్యం— ఎందుకో తెలుసా? లంచం తీసుకోవడం

దాతృత్వం

దాతృత్వం ప్రదర్శించినంత మాత్రాన గొప్ప దాతనని చెప్పుకో నవసరం లేదు... మనం దయతో ఇచ్చి, ఇవ్వలేదనడంలోనే ఉంది గొప్పదనం.

— ష్కైలర్

మహా నేరమంట. లంచాలు తీసుకొనే వాళ్ళని ప్రాసిక్యూట్ చేయాలట. ఒక లంచ్ అవర్‌లో లంచం మీద ఎంత పెద్ద లెక్చరు దంచింది? అమ్మో! ఇన్‌డైరెక్ట్‌గా నా కెన్ని దెబ్బలు కొట్టింది? వేణ్ణీళ్ళకి చన్నీళ్ళలా జీతానికి పైరాబడి ఉండాలనుకోవడంలో తప్పుందా? (ఆగి) రాంబాబూ! నువ్వు సాధించాలి. నేను సంతోషించాలి.

రాంబాబు : ఓకే, గురువుగారూ! తొందర్లో గుడ్ న్యూసు చెబుతాను.

వెంకటస్వామి : సో గాడ్ బ్లెస్ యూ.

(లక్ష్మి లోపలినించి వస్తుంది.)

లక్ష్మి : రాంబాబుగారూ! ఆఫీసరుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు.

రాంబాబు : కొంపదీసి, మీ రేమైనా చెప్పారా?

లక్ష్మి : (నవ్వుతుంది) బలేవారే. నేనేమీ చెప్పలేదు. మిమ్మల్ని బి—2 ఫైల్ తీసుకురమ్మన్నారు.

(రాంబాబు బి—2 ఫైలు తీసుకుని, లోపలికి వెళతాడు.)

లక్ష్మి : (వెంకటస్వామి దగ్గరికి వెళ్ళి) సార్! మీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.

వెంకటస్వామి : ఆలస్యంగా వచ్చినందుకు ఆఫీసరు ఏమైనా అన్నాడా?

లక్ష్మి : లేదండీ. నా సొంత విషయం మీతో మాట్లాడాలి. మీ సలహా, దీవెనా నా క్కావాలి.

వెంకటస్వామి : ఏమిటో? (తల ఎత్తి చూస్తాడు.)

లక్ష్మి : నా జీవితంలో చీకటే గాని, అసలు వెలుగు ఉండదనుకున్నాను. ఎందుకో దేవుడికి నా మీద జాలి కలిగినట్లుంది. ఒంటరిగా మిగిలిపోయిన బ్రతుకులో ఆశాకిరణాలు పుష్పించాయి. (ఆగి) సార్! నన్ను పెళ్ళి చేసుకోవడానికి ఓ వ్యక్తి ముందుకి వస్తున్నారు. నా పరిస్థితులన్నీ అతనితో చెప్పాను. తొందర పడవద్దని, అన్నీ ఆలోచించుకోమనీ చెప్పాను.

వెంకటస్వామి : అత నేమన్నాడు?

లక్ష్మి : అతను అన్నీ ఆలోచించుకునే నన్ను పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారట.

వెంకటస్వామి : వెరీ గుడ్. యువకుల్లో అలాంటి ఉద్దేశమూ, ఉత్సాహమూ ఉండటం హర్షించదగిన విషయమే. కానీ, ఉన్న పేచీ ఒకటే — చివరివరకూ మాటకు కట్టుబడి, జీవితాంతం నీకు తోడుగా ఉంటాడా అని నా అనుమానం?

లక్ష్మి : అతనిమీద నాకు నమ్మకం ఉంది. ఎప్పుడూ నన్ను మోసం చెయ్యరండీ.

వెంకటస్వామి : చూడమ్మాయ్! నీకు వెనకాముందూ ఎవరూ లేరు. నీకు సలహా ఇచ్చే వయసు మీ తమ్ముడికి లేదు. కాబట్టి నేను పెద్దవాడిగా చెప్పేదేమిటంటే. . . ఇలాంటి వ్యవహారాల్లో తొందర పనికి రాదు. బాగా ఆలోచించాలి.

లక్ష్మి : ఏడాది నుండీ ఆలోచిస్తున్నాను. బాగా ఆలోచించే, అతణ్ణే పెళ్ళిచేసుకోవాలని ఇష్టపడుతున్నాను, సార్!

వెంకటస్వామి : శుభం. నా దీవెనలు ఎప్పుడూ ఉంటాయి కానీ, సలహా ఏదో అన్నావు? ...

లక్ష్మి : అవునండి. (ఆగి) నేను చాలా దురదృష్టవంతురాల్ని. నన్ను పెళ్ళి చేసుకున్న ఏడాదికే అతను పోయాడు. నష్ట జాతకురాల్నని నానా మాటలు అని, తమ ఇంట్లో స్థానం లేదని మా అత్తవారు నన్ను బయటకు గెంటేశారు. నేను ఒంటరిగా మిగిలిపోయాను. జీవితం మీద ఆశ చేత ఈ ఉద్యోగంలో చేరి, నా కాళ్ళమీద నేను నిలబడ్డాను. నా సంపాదన చూడగానే మా అత్తవారికి ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది. నన్ను పువ్వుల్లో పెట్టి వాళ్ళ అమ్మాయిలా చూసుకుంటామని, వాళ్ళతో ఉండమని చాలా కబుర్లు చేశారు. కాని, నేను వాళ్ళ దగ్గరికి వెళ్ళలేదు. వాళ్ళకి కావలసింది డబ్బు గనక ప్రతి నెలా అంతో ఇంతో పంపిస్తున్నాను. బహుశా, నేను ఈ పెళ్ళి చేసుకోవడం వాళ్ళకి ఇష్టం ఉండదు. అందుకే వాళ్ళతో ఈ విషయం చెప్పాలా, వద్దా? అని ఆలోచిస్తున్నాను ... మీ సలహా ప్రకారం నడుచుకుంటాను. చెప్పండి?

వెంకటస్వామి : బాగుంది. ఇది మామూలు సలహా కాదు.

---

## వింత మనస్తత్వం

కొందరు అతి తెలివిగా దాతృత్వం ప్రకటిస్తారు. తాము చేసిన అప్పులు తీర్చరుగానీ, అనవసరంగా మెప్పుకోసం బహుమతులు ఇస్తుంటారు.

— పి. సిద్ది

---

నీ జీవితానికి పనికొచ్చే సలహా. ఆలోచించి చెప్తా నమ్మాయ్.

లక్ష్మి : ఆలోచించండి. మీరు నా తండ్రిలాంటివారు. మీరు చెప్పినట్లు నడుచుకుంటాను.

వెంకటస్వామి : తప్పకుండా. చూడమ్మాయ్? నిన్న కొన్ని పేర్చిచ్చాను. అవి త్వరగా టైపు చెయ్.

లక్ష్మి : అలాగే, సార్! (సీట్లోకి వెళ్ళి, పేపర్లు సర్దుతుంది.)

(రాంబాబు ఏడుపు మొహంతో లోపల్నుంచి వస్తాడు. చేతిలో చిందర వందరగా ఉన్న బి—2 ఫైలు తన టేబిల్ మీద పడేస్తాడు.)

రాంబాబు : పది మంది పని ఒకడు చెయ్యాలంటే — ఈ బండ చాకిరీ ఎప్పటికీ పూర్తికాదు. ఈ ఆఫీసులో పేరుకి పదిమంది గుమాస్తాల్ని ఇచ్చారు. అందులో అయిదు ఖాళీలు. ఇద్దరు లీవు. నిజంగా ఉన్నవాళ్ళు, పని చేస్తున్నవాళ్ళు ముగ్గురు. ముగ్గురితో మూడొందల ఫైళ్ళు డిస్పోజ్ చేయాలంటే ఎంత కష్టమో ఈ ఆఫీసరుకి తెలుసా? డామిట్! యూనియన్ లేకపోవడం వలన ఆఫీసర్ల ఆటలు సాగిపోతున్నాయి.

వెంకటస్వామి : రాంబాబూ! ఇప్పు డేం జరిగింది?

రాంబాబు : నేను [illegible] మానేస్తే —ఇదిగో ఈ ఫైల్లో పేపర్లన్నీ డిస్పోజ్ అయిపోతే టట. సరదాగా ఏదో కూనిరాగం తీస్తే, అది పట్టుకొని నన్ను హేళన చేయాలా?

వెంకటస్వామి : ఈ రోజుల్లో పని చేసేవాళ్ళను ఎవరూ గుర్తించరు.

రాంబాబు : గురువుగారూ! మీరే చెప్పండి—నే నెప్పుడైనా పని ఎగ్గొట్టేనా? గొడ్డులా పని చేసినా చీవాట్లు తప్పడంలేదు.

వెంకటస్వామి : రాంబాబూ! ఇది మనకు కొత్తకాదు. బాధపడటం అనవసరం.

రాంబాబు : నాకు నిజంగా ఒళ్ళు మండిందండి. ఎడా పెడా రెండు చెంపలు వాయించేద్దా మనుకున్నాను.

వెంకటస్వామి : ఏదో రోజున అతణ్ణి కొట్టేస్తా వనుకుంటాను.

రాంబాబు : ఊరుకుంటానా? కొట్టి తీరుతాను. (లక్ష్మి వేపు తిరిగి) మరిచాను. మిమ్మల్ని నోట్‌బుక్ తీసుకు రమ్మన్నాడు దుర్మార్గుడు.

(లక్ష్మి నోట్ బుక్, పెన్సిలూ తీసుకొని లోనికి వెళ్తుంది.)

రాంబాబు : గురువుగారూ! నా మనసేమీ బాగాలేదు. అలా హోటల్‌కి వెళ్ళొస్తానండి.

వెంకటస్వామి : శుభం. (రాంబాబు బయటకు వెళ్తాడు.)

(వెంకటస్వామి పుస్తకంలో లెక్కలు చూస్తుంటాడు. బయటి నుండి అరవై ఏళ్ళ ముసలి వాడు వస్తాడు. పేరు పిచ్చయ్య. అతను అనుభవిస్తున్న దరిద్రం — అతని వాలకం బట్టి తెలుస్తుంది. పెరిగిన గడ్డం, మాసిన బట్టలు, భుజంమీద చిరిగిన తువ్వాలు — అతని వేషం. యాసగా మాట్లాడతాడు.)

పిచ్చయ్య : దండాలయ్యగోరూ! దండాలు.

వెంకటస్వామి : (తల ఎత్తకుండానే) ఈ దండాలూ దరిద్రాలూ ఉదయాన్నే దాపురిస్తాయి. ఎవరూ?

పిచ్చయ్య : నానండీ! పిచ్చయ్యను. తమరి దర్శనం చేసికోడాని కొచ్చాను.

వెంకటస్వామి : దర్శనం చేసుకోడానికి వెళ్ళేటప్పుడు దేవుడికేం తీసుకు వెళ్తావ్?

పిచ్చయ్య : కలిగితే కాయో, పువ్వో అట్టుకెళ్తావండీ.

వెంకటస్వామి : అవునా? వారం రోజుల్నుంచి వస్తున్నావు. వట్టి దండాలతో నా ప్రాణాలు తోడేస్తున్నావు.

పిచ్చయ్య : బాపూ! దండాలెట్టుకోడానికి దేవుడిచ్చిన ఈ రెండు సేతులున్నాయి తప్ప మా కాడ మరేటీ నేదు.

వెంకటస్వామి : (చాలా నెమ్మదిగా) లేకపోతే ఈ ఆఫీసులో పని జరగదు. ఈ మాట చాలాసార్లు చెప్పాను —అర్థం కాలేదా?

పిచ్చయ్య : అర్థం అయినా, బాపూ, ఉంటే కదా మీ కియ్యడానికి.

వెంకటస్వామి : ఇస్తే కదా నీ పని జరగడానికి.

పిచ్చయ్య : మాకు జరుగుబాటే నష్టం నేదు, బాపూ! ఆడు నల్లగా తప్పుకున్నాడు. సచ్చినుసితోణ్ణి నా మీద బరువంతా ఒగ్గేసి పోనాడు. ఆడు బతికుంటే 'బాపుడా, దేవుడా' అని నానో మూల కూకుందును. ఏదీ? ఆ దేవుడి కే అనకాలం తేశానో నా కొడుకిని తొక్కు

పోయి, స స్వస్వేయం పేశాడు.

వెంకటస్వామి: ఇదిగో, ముసలాడా, నా సర్వీసులో నీలాంటి వాళ్ళను—ఇదిగో (తలవెంట్రుకలు చూపిస్తూ) ఇంతమందిని చూశాను. వచ్చిన ప్రతివాడూ మొదట్లో నీ లాగే సొద చెప్పబోయారు.

పిచ్చయ్య: మా లాంటోళ్ళ బతుకుల్లో సొద తప్ప మరేటీ ఉండదు, బాపూ!

వెంకటస్వామి: ఉంటే, పట్టదంతగ. నా టైమ్ వేస్టు చేయకు.

పిచ్చయ్య: మా లాంటి పేదోళ్ళి తయరు సూడాలి.

వెంకటస్వామి: అసలు నా రేటెంతో నీకు తెలుసా? అలాంటి పెన్షన్ కేసు ఏదైనా చేస్తే రెండు వందలు తీసుకుంటాను. నువ్వు బిచ్చగాలా తగులుకొని 'పేదోణ్ణి, పేదోణ్ణి' అని గోల చేస్తున్నావు గనక వంద తగ్గిస్తాను.

పిచ్చయ్య: ఒంద రూపాయలు. . . బాపూ! ఒంటి రూపాయలు కలిపి ఒక సుట్టూ నాకు సూళ్ళేదు.

వెంకటస్వామి: ఒక వందేమి కర్మ. ఒకేసారి ఏడొందలు కలిపి చూద్దువు గాని, వంద రూపాయలు సంపాదించి తీసుకురా. మీ వాడి పెన్షన్ కేసు నిమిషాల్లో సెటిల్ చేస్తాను.

పిచ్చయ్య: ఎక్కణ్ణుంచి ఒట్టుకు రాను, బాపూ! ఆ దుస్సంత కాలం పరమాన్నాలు తినక పోయినా, కడుపునిండా గెంజినీళ్ళు తాగి బతికాం. ఆడు పోయిం తరవాత మా కా గెంజినీళ్ళు దొరకడం నేదు, బాపూ! కడుపులు మాడుసుకొని బతకనేక బతుకుతున్నాం... (ఆగి) బాపూ! మాయి బుగ్గిలో బతుకులు. లన్నీ కట్టాలే. మా పేణాలికి సుకం దొరకదు. ముసిలయిపోయిన నన్నూ, నా ఆడదాన్నీ సూడవల్సినోడు ఆడు పోనాడు. ఇంటి బలు వంతా నాకూ, ఆడి పెల్లానికీ ఏట్టేసినాడు. ఏదీ? ఆడు పోయి పెల్లాళ్ళూ తిరగనేదు. ఆడి పెళ్ళాం కళ్ళు కాల్చేసుకోని, ఓ మూల కూకుంది. అంతా నా వా నత్తాగుంటలు. ఆళ్ళకి ఉందో నేదో తెల్దు, బాపూ, ముసిలోళ్ణి నన్ను పీక్కు తింటారు. . . బాపూ! ఒక సుట్టు మా ఇంటికొచ్చి, మమ్మల్ని సూడండి—పిడికెడు మాంసం ఎపుడికీ నేదు. ఉత్తి ఊపిర్లే మిగిలేయి. పులో రొండు పూటలు గెంజినీళ్ళయినా లేకపోతే అంతా సచ్చిపోతారు. మా పేణాలు కాపాడండి, బాపూ!

వెంకటస్వామి: వండర్‌ఫుల్ స్టోరీ. ఒరేయ్, ముసిలాడా! నేను రచయితను కాదు. కనీసం మా ఇంట్లో ఆడపిల్లలుకూడా లేరు. నీ ఇంటి కష్టాలన్నీ ఎవరైనా ఆడపిల్లకి చెప్పి, నవల రాయమని అడుగు. ఆవిడకి బోల్డు డబ్బొస్తుంది. ప్లాటిచ్చినందుకు నీకు వంద రూపాయలు ఇమ్మను. ఇదే నా సలహా.

పిచ్చయ్య: మా బతుకులే కదలు, బాపూ! ఈ కదల్లో కట్టాలు కాకుండా, సుకా లెక్కడివి? (ఆగి) బాపూ! ఆడు పోయి ఏడాది తిరిగింది. ఏదో తివర్గు సూసి, మా కట్టాలు గట్టెక్కించాల.

వెంకటస్వామి: వాడి కంటె ముందు పోయినోళ్ళు చాలా మంది ఉన్నారు. అలా చూడు! ఆ ఫైళ్ళన్నీ విరి వనుకుంటున్నావు? మీ వాడి అన్నలివి... ఒక్కణ్ణే ఎన్నని చేయగలను? నా కష్టానికి ఫలితం దొరికితే, శ్రమ తీసుకుంటాను. ఉచ్చాగా చేయటానికి అంతకు ముందు నే నెవరికీ బుణపడి లేను. పోరా, ఫో.

(బయటనుండి నరసయ్య వస్తాడు.)

నరసయ్య: ఎక్కవుంటు బాబూ! టెలిగ్రామ్ వచ్చిం దండి. (టెలిగ్రామ్ వెంకటస్వామికి ఇస్తాడు.)

(నరసయ్య నోటినుండి సారా వాసన గుప్పుమంటుంది.)

వెంకటస్వామి: (విసుగ్గా) వెధవకి తెల్లారింది, గవర్నమెంటు సరుకు తీసుకోడానికి (నరసయ్య చేతిలో టెలిగ్రామ్ తీసుకుంటాడు.)

నరసయ్య: అమ్మమ్మ! మామూలుగా గవర్నమెంటోణ్ణి అంత లేలిగ్గా అనకండి. అసలు గవర్నమెం టంటే ఎవరు? మనమే గవర్నమెంటు. మన కోసమే గవర్నమెంటు. మన వల్లే గవర్నమెంటు. కాబట్టి మామూలుగా మనం గవర్నమెంటు సరుక్కి గవురం ఇవ్వాలా, వద్దా? గవర్నమెంటోడు ఈ మందేసారం మీదే బోల్డు గడిస్తున్నాడట. కాబట్టి, బాబూ! మామూలుగా నన్నడిగితే ప్రతి ఒక్కడూ రోజూ ఒక్క గ్లాసయినా మందు కొట్టి, గవర్నమెంటోణ్ణి నిలబట్టాలని అంటాను. మీరేం అంటారు?

వెంకటస్వామి: ఒరేయ్, నరసయ్యా! ఆ గవర్నమెంటోణ్ణి అక్కడే ఆపరా. మన ఆఫీసులో గవర్నమెంటోడు మారిపోతున్నాడు.

నరసయ్య: అదేం పాపం?

వెంకటస్వామి: ఈ రోజే కొత్తాఫీసరుగారు వస్తున్నారు. ఈ అయ్యగారి డాబుకి ఫుల్‌స్టాపు పడింది. మనకు పీడ వదిలింది.

నరసయ్య: అంటే? మామూలుగా మన నాగభూషణం గవర్నమెంటోడు దిగిపోతున్నా డన్నమాట.

వెంకటస్వామి: అన్నమాటే కదరా. ఈ మాట ఆయనతో చెప్తాను. (టెలిగ్రామ్ తీసుకొని హడావుడిగా ఆఫీసరు గదిలోకి వెళతాడు.)

నరసయ్య: చెప్పండి. చెప్పండి. (పిచ్చయ్యతో) ఏ గవర్నమెంటోడు ఎన్నాళ్ళుంటాడో తెలీదు. ఎప్పుడు దిగిపోతాడో అంతకన్నా తెలీదు.

(లోపలినించి లక్ష్మి డిక్టేషన్ తీసుకొని వస్తుంది.)

లక్ష్మి: తాతగారూ! మీ పని పూర్తయిందా?

పిచ్చయ్య: నేదండి.

నరసయ్య: పెద్దోడా! నువ్వు ఉట్టి చేతులతో ఎన్నాళ్ళు తిరిగినా, నీ పని ఉత్తిదే. మామూలుగా మా ఎక్కవుంట బాబు సంగతి నీకు తెలీదు. రోజూ తన జేబులునిండాలని దేవుణ్ణి మొక్కుతాడా? మామూలుగా దేవుడు ఎక్కవుంటు బాబు జేబులు నింపేస్తున్నాడా! కానీ, దేవుడే నా పనిబడి మా ఎక్కవుంటు బాబుని అడిగా డనుకో—'ఎంతిస్తావు?' అని బేరం పెడతాడు. డబ్బు లివ్వకపోతే, దేవుణ్ణికూడా పొమ్మంటాడు. మరి, మామూలుగా నీ పని అవ్వదు.

లక్ష్మి: నరసయ్యా! నువ్వు చెప్పింది నిజమా? మన ఎక్కౌంటెంట్‌గారు లంచాలు తీసుకుంటారా?

నరసయ్య: ఏదో మాయరోగం అంటుకున్నట్టు, ఆశ్చర్య పోతా రెందుకండీ?... అమ్మాయిగారూ! జీతంరాళ్ళమీదే మన ఎక్కవుంటు బాబు పిటీ బస్సులు కొన్నారనుకుంటున్నారా? కాదండీ కాదు. లంచాలతో అంతస్తులు లేవదీశారు. ఈ విజయం మీ కింత కాలం తెలీదంటే నిజంగా మీ రీ భూప్రపంచంలో లేనట్టన్నమాట.

లక్ష్మి: నాకు తెలీదు, నరసయ్యా!

నరసయ్య: ఏరా, పెద్దోడా! ఎక్కవుంటు బాబు జేబులు నింపుతావా?

పిచ్చయ్య: నేదు, బాపూ! అయ్యగోరి జేబులు నింపే డబ్బు మా కాడుంటే మా కడుపులు గెంజి నీళ్ళతో నింపుకుందుం.

నరసయ్య: అయ్యగారి జేబులు నింపలేవు. మీ కడుపులూ నింపలేవు. నే నో మంచి మాట చెపుతాను. అలా చేయ్.

పిచ్చయ్య: సెప్పు, బాపూ! నీ కడుపున పుట్టి, రుణం తీరుసుకుంటాను.


నరసయ్య. అంత పని మాత్రం చెయ్యకే.

లక్ష్మి: నరసయ్యా! అదేదో చెప్పి తాతగారికి సాయం చేయ్.

నరసయ్య: అలాగే, అమ్మాయిగారూ! (ఆగి) ముసిలాడా!

మోపు

చిత్రం— ఏ. చాణిక్యరావు (చిత్తరంజన్)



పిచ్చయ్య: బాపూ!

పరసయ్య: 'గరీబీ హటావో' అంటే తెలుసా?

పిచ్చయ్య: తెల్దు, బాపూ! సదువుకున్నోణ్ణి కాను. అదేటో సెప్పు?

పరసయ్య: మన దేశంలో పేదరికం అనేది ఉండకూడదట. కానీ, ఉన్నోడు లేనోడి కిచ్చి తనలాగ ఉన్నోణ్ణి చెయ్యడు. కాబట్టి, మామూలుగా పేదోడన్న వాణ్ణి తన్ని తగిలేస్తే గాని ఈ దేశం బాగుపడదు. అయితే, పేదోళ్ళని ఎక్కడికి తగిలేయాలి? మామూలుగా సరాసరి స్వర్గానికి.

లక్ష్మి: ( కోపంగా ) పరసయ్యా!

పరసయ్య: అవునమ్మాయిగారూ! ఈళ్ళా బాగుపడలేరు. ఎవడో వచ్చి బాగుపెట్టలేడు. అలాంటప్పుడు రోజూ చస్తూ బతకడం ఎందుకు? వస్నడిగితే ఈ పేదోళ్ళంతా బాగా ఆలోచించుకుని, సరాసరి స్వర్గానికి పోతే మంచిది. మామూలుగా తపేమని మన దేశం బాగుపడి పోద్ది. గరీబీ హటావో—జిందాబాద్.

పిచ్చయ్య: మా బాగా సెప్పావు, బాపూ! మాలాటోళ్ళ బతుకులు తెల్లారవు. సీకట్లో గూకుని ఎప్పుడు తెల్లారతాదా అనుకోడం తప్ప, ఆ కాట్లో కలిసిపోయినా మా బతుకుల్లోకి ఎలుగు రాదు.

పరసయ: అందుకే నేను చెప్పిన ఈ గీతోపదేశం విన్నావా మంచిది. లేకపోతే రోజూ చావాలి. ఆలస్యం చెయ్యక నేను చెప్పినట్లు చెయ్యి. ( వెళ్ళిపోతాడు. )

లక్ష్మి: తాతగారూ! అంతో ఇంతో జీతాలు తెచ్చుకుంటున్న మా జీవితాల్లోనే ఎన్నో చిక్కుల తోరణా లుంటాయి. ఏ ఆధారం లేని మీరు ఎలా బతుకుతున్నారో నాకు తెలుసు.

పిచ్చయ్య: అమ్మగోరూ! ఆడుంటే మాకీ కట్టా లుండవు. మా లాంటి పేదోళ్ళ మీద దేవుడికి దయుండదు. కనికరమూ ఉండదు.

లక్ష్మి: నోరులేని ఆ దేవుణ్ణి అనుకోవడం ఎందుకు? నోరున్న మనుషుల్ని అనుకోవాలి. మనుషుల జీవితాలతో ఆడుకోవడం మనుషులకే చెల్లింది. ( లక్ష్మి క్లైపునిషన్‌మీద సేవర్లు సర్దుతుంది. )

పిచ్చయ్య: అమ్మగోరూ! తొసరు ఆ బాపుతో సెప్పి, మా వోడి డబ్బు ఇప్పించండి.

లక్ష్మి: ఎవరు? ఎక్కౌంటెంటుగారితోనా?

పిచ్చయ్య: అవునమ్మగోరూ! మీ మాట ఇనుకుంటారు.

లక్ష్మి: డబ్బుతో జీవితాన్ని ముడి పెట్టుకున్న వాళ్ళు ఎవరి మాటా వినరు. ఎవరికీ ఊరికే ఉపకారం చెయ్యరు.

పిచ్చయ్య: మీరు సదువుకున్నోళ్ళు. ఆ బాపు మాలాంటోళ్ళ నెత్తురు తాగుతుంటే సూస్తూ ఒల్లకుంటే మాకు న్యాయం ఎప్పుడు దొరుకుద్ది?

లక్ష్మి: ఇవి న్యాయం ఉన్న రోజులూ కావు. ఈ రోజుల్లో న్యాయం ఉన్న మనుషులూ లేరు. అతను అన్ని విషయాల్లో మా కన్న పెద్దవారు. అతని చేతి కింద పనిచేస్తే నాకు అతణ్ణి ఎదిరించే ధైర్యం లేదు. ఎదిరిస్తే నాకీ ఆసరా ఉండదు. అందుకే అతను తప్పు చేస్తున్నా చూస్తూ ఊరుకోవాలి; తెలిసినా తెలియనట్లు నడుచుకోవాలి.



నేతాజీ చిత్రం— మా. శ్రీనివాసరావు (గుంటూరు)

పిచ్చయ్య: ( బరువుగా ) వస్తానమ్మగోరూ! దరిద్రంగొట్టు బతుకులు ఎన్నాళ్ళుంటాయి? రాలిపోయి బతుకుల్ని బేగా రాలిపోనిస్తేనే మంచిది. . . మంచిదమ్మగోరూ! వస్తాను.

లక్ష్మి: తాతగారూ! ఆగండి. ( వెళ్ళబోతున్న పిచ్చయ్య ఆగుతాడు. )

పిచ్చయ్య: ఏమిటమ్మా?

లక్ష్మి: ఎక్కౌంటెంటుగారు మిమ్మల్ని ఎంతిమ్మని అడిగారు?

పిచ్చయ్య: ఒంద రూపాయలేనమ్మా. నా కొడుకు డబ్బు నా కియ్యడానికి ఆ బాపుకి ఒంద కావాలంట. ఒంద. . .

లక్ష్మి: ఆ వంద రూపాయలు నే నిస్తాను. అతని కిచ్చి, పని పూర్తి చేసుకోండి. నాకు డబ్బు తిరిగి ఇవ్వక్కరలేదు.

పిచ్చయ్య: కావమ్మా? . . .

లక్ష్మి: తాతగారూ! లంచం ఇవ్వడం తప్పే. కానీ, ఏం చేయాలి? లంచం ఇవ్వకపోతే ఈ పని జరగదు. నా ఆలోచన మంచిది కాకపోవచ్చు. అయినా, నా మాట వినండి.

పిచ్చయ్య: నా నెవణ్ణో మీకు తెల్దమ్మగోరూ! దారినిపోయినోడిమీద మీ కెందుకమ్మా ఇది?

లక్ష్మి: తాతగారూ! మిమ్మల్ని పది రోజుల్నుంచి చూస్తున్నాను. మీ రెవరో, ఏమిటో తెలియకపోయినా నాకు న్యాయం ఒకటే తెలిసింది. అది

# త్యాగరాయశెట్టి స్వాతంత్ర్య ప్రియత్వం

మదరాసులో త్యాగరాయ శెట్టిగారి పేరు వినని వారు లేరు. త్యాగరాయ ఉన్నత పాఠశాల, త్యాగరాయ కళాశాల, త్యాగరాయ నగరం ఆయన యశస్సుకి శాశ్వత చిహ్నాలు. ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో వారి మన్నన లంది, స్థానికులైన తమిళాంధ్ర ప్రజల ఆదరాభిమానములను అఖండముగా చూరగొన్నది త్యాగరాయ శెట్టి ఒక్కరే. ఆయన బ్రాహ్మణేతరోద్యమమునకు పట్టుగొమ్మ. అయితేనేమి? బ్రాహ్మణ నాయకుల కందరకు ఆయన అత్యంత స్నేహపాత్రుడు. ఆయన హృదయ మంత విశాలమైనది. ఆయనకున్న పలుకుబడి సమకాలికులలో ఎవ్వరికిని లేదు. ఆయన వ్యక్తిత్వ మట్టిది.

మొదటిసారిగా ప్రజలచే మద్రాసు కార్పొరేషనుకు ఎన్నికయ్యెన మేయరు ఆయనే. మేయరనగా నగర జనకుడు.

ఆయన మేయరుగా ఉన్నప్పు డొక సంఘటన జరిగినది.

అవి 1921 స్వాతంత్ర్య సమరము సాగుచున్న రోజులు. సైమను కమిషను దినములు. ఆరవ జార్జి చక్రవర్తి వేల్సు యువరాజుగా ఉన్నప్పుడు భారతదేశం దర్శింప వచ్చాడు. మద్రాసులో ఆయన ఓడ దిగగానే గవర్నరు రాజలాంఛనములతో అతనికి స్వాగతము చెప్ప వలెను. ఆ సమయమున ప్రథమముగా అతనికి పరిచయము చేయవలసిన వ్యక్తి మదరాసు మేయరు. గవర్నరు మేయరైన త్యాగరాయ శెట్టిగారికి ఫలానాదినమున యువరాజు వచ్చుచున్నాడు గాన రావలసినదని, ఆ సమయమున వచ్చువారు ధరించవలసిన ప్రత్యేక లాంఛనపు దుస్తులను (టోపీ, మెడపట్టము, రోబు మొదలైనవి) శెట్టిగారికి పంపినారు.

యువరాజింక ఓడ దిగుననగా గవర్నరు, తక్కిన వారు లాంఛనపు దుస్తులతో హాజరైనారు. శెట్టిగారింకను రాలేదు. ఇక యువరాజు ఓడ దిగును అన్న సమయములో త్యాగరాయ శెట్టిగారు లాంఛనపు దుస్తులను ధరించక పాగా, లాంగ్ కోటు, పంచె ధరించి వచ్చారు. గవర్నరు నిర్ఘాంతపడి, తనకు మాట వచ్చునని ఆందోళన పడుచున్నాడు. వేల్సు యువరాజు ఓడ దిగి దిగడముతోనే త్యాగరాయ శెట్టిగారి స్వచ్ఛమైన దుస్తులతో ఉన్న ఆకార మాకర్షించినది. "మీ జాతీయమైన దుస్తులతో మిమ్ములను చూచినందులకు నా కానందమైనది" అని కరచాలనము చేసినాడు. గవర్నరు, తక్కినవారు ఆయన స్వాతంత్ర్య ప్రియత్వమును హర్షించారు. తనకు మాట రాకుండా చేసినందుకు గవర్నరు ప్రత్యేకముగా ప్రశంసాపూర్వకముగా అభినందించినాడు.

—నిడుదవోలు వెంకటరావు

పోయిన వయసుతోకూడా ధైర్యంగా జీవిత పోరాటం సాగిస్తున్నారు. మీతో పోల్చి చూసు కుంటే మా లాంటి వాళ్ళం హాయిగా బతుకు తున్నామనే చెప్పాలి. మనిషిగా మీ కీ సాయం చేస్తున్నాను. కాదనకండి.

పిచ్చయ్య: అమ్మగోరూ!

లక్ష్మి: రేపు రండి. డబ్బు తీసుకొస్తాను.

పిచ్చయ్య: దేవుడు తమర్ని సల్లగా సూడా లమ్మగోరూ! నాలుగు కాలాలపాటు తమరు లక్ష్మీదేవిలా కళకళ్ళాడాల.

(వెంకటస్వామి లోపలినించి వస్తాడు.)

వెంకటస్వామి: ఒరేయ్, ముసిలాడా! వెళ్ళిపోయా వను కున్నాను. వెళ్ళలేదన్నమాట. (సీట్లో కూర్చుంటూ) ఇలా రా!

పిచ్చయ్య: బాపూ! (వెంకటస్వామి దగ్గరకు వెళతాడు.)

వెం.స్వా: ఇక ఆలస్యం చేయను, ముసిలాడా! ఈ రోజే నీ పని మొదలెడతాను.

పిచ్చయ్య: నిజవాఁ, బాపూ?

వెం.స్వా: నిజమే! కానీ, నువ్వో పని చేయాలి.

పిచ్చయ్య: ఏటి, బాపూ? డబ్బిమ్మంటారా?

వెం.స్వా: నువ్వు గోచిగాడివి. సయామైనా ఇవ్వలేవు గనక నీ కో అయిడియా చెప్తాను.

పిచ్చయ్య: అంతా తమరి దయ. సెప్పండి, బాపూ!

వెం.స్వా: ఈ రోజు మా కొత్తాఫీసరుగారు వస్తున్నారు. రెండు గంటల మెయిల్లో దిగుతారు.

పిచ్చయ్య: 'ఓసను కెళ్ళి, ఆ కొత్త బాపు కాళ్ళమీద పడిపోమంటారేటి?

వెం.స్వా: కాళ్ళమీద పడ్డానిక్కాదోయ్. . . ఇలా దగ్గరకు రా.

(పిచ్చయ్య వెంకటస్వామి దగ్గరకు వస్తాడు. స్టేజీమీద లైట్లు ఆరిపోతాయి. వృత్తాకారం వెలుగులో ఆ ఇద్దరూ కనిపిస్తారు. సైగ చేస్తున్న చప్పుడు నెమ్మదిగా వినిపిస్తుంది.)

వెం.స్వా: నువ్వెక్కడుంటున్నావోయ్? లక్ష్మి టాకీసు వెనక సందులోనేనా?

పిచ్చయ్య: అవును, బాపూ!

వెం.స్వా: అక్కడ మస్తుగా రౌడీవెధవ లున్నారు కదూ?

పిచ్చయ్య: ఉన్నరు, బాపూ!

వెం.స్వా: ఆ రౌడీగాళ్ళని నువ్వు బాగా ఎరుగుదు వను కుంటాను?

పిచ్చయ్య: అవును, బాపూ!

వెం.స్వా: అయితే, ఇందాక చెప్పానే కొత్తాఫీసరుగారు వస్తున్నారని. ఆ గురువుగారికి మీ వీధిలో రౌడీగాళ్ళతో సన్మానం చేయించు. బండి దిగీ దిగ్గానే సన్మానం జరగాల. గురుడు ఈ ఆఫీసు మొఖం చూడకుండా తిన్నగా హాస్పిటల్ పోవాలి, అదే నువ్వు చెయ్యాల్సిన పని.

పిచ్చయ్య: (ఆశ్చర్యంగా) బాపూ!

వెం.స్వా: నే నేదో ఖూనీ చెయ్యమన్నట్లు ఆశ్చర్యపోతా వేమి? మెత్తగా చితగ్గొట్టించు. అంతే.

పిచ్చయ్య: అంతే అనుకోండి. కానీ? . . .

వెం.స్వా: కానీ గినకా చెప్పకు. కొత్తాఫీసరుగారు వస్తే నాగభూషణంబాబుకి సీటుండదు. వచ్చిన గురుడు తిక్కగాడైతే మన ఆటలు సాగవు. మనల్ని ఇబ్బందిలో పెట్టేస్తాడు. నువ్వు చచ్చినా చచ్చిన నీ కొడుకు సొమ్ము నీ చేతికి రాదు. ఆఁ. . .

పిచ్చయ్య: ఓ సచ్చినోడి సొమ్ము కోసం మరోణ్ణి సంపడం సేయమేనా, బాపూ?

వెం.స్వా: ఒరేయ్, పిచ్చోడా! చంపమని నీతో ఎవరు చెప్పారు? నదిలో కొత్త నీరు సముద్రంలో పాత నీరుతో కలవకుండా అడ్డు పెట్టమని చెప్తున్నాను. (ఆగి) న్యాయం, అన్యాయం నాకు తెలుసు. అతిగా మాట్లాడకు. చెప్పినట్లు చేశావా... రేపీపాటికి నీ చేతిలో నీ కొడుకు డబ్బుంటుంది. కాదంటావా? ఈ ఆఫీసులో మరెప్పుడూ కనిపించకు. బాగా ఆలోచించు.

పిచ్చయ్య: ఆలోచిస్తాను, బాపూ!

వెం.స్వా: మంచిగా ఆలోచిస్తే నీ పని పూర్తవుతుంది. లేదంటే నీ బాబులాంటి మరొకణ్ణి పిలిచి, మా పని పూర్తి చేసుకుంటాం. నిదానంగా ఆలోచించు.

(స్టేజీమీద పూర్తిగా లైట్లు వెలుగుతాయి. బయటినుండి నరసయ్య వస్తాడు.)

నరసయ్య: అమ్మాయిగారూ! మీ తమ్ముడుగారు వచ్చారండీ. (వెళ్ళిపోతాడు.)

లక్ష్మి: పది నిమిషాల్లో వస్తానండీ.

వెం.స్వా: అలాగే, వెళ్ళండి. (లక్ష్మి బయటకు వెళు తుంది.)

పిచ్చయ్య: ఆలోచించాను, బాపూ.

వెం.స్వా: ఏం ఆలోచించావు?

పిచ్చయ్య: తమరు సెప్పినట్టే చేస్తాను.

వెం.స్వా: గుడ్. నీ పనికూడా పూర్తి చేస్తాను.

పిచ్చయ్య: ఆ కొత్త బాపు ఎలాగుంటాడో తెల్దు నాకు.

వెం.స్వా: (జేబులోనుంచి ఫోటో ఒకటి తీస్తాడు. పిచ్చయ్యకి ఇస్తూ) ఇదిగో ఇలా ఉంటాడు. మనిషి భారీగా ఉంటాడు. అచ్చమైన ఆఫీసరులా కనిపిస్తాడు.

పిచ్చయ్య: (ఫోటోవైపు ఎగాదిగా చూస్తూ) బాగున్నాడు, బాపూ, ఈ కొత్త బాపు పేరేటో?

వెం.స్వా: ప్రభాకరం.

పిచ్చయ్య: పేరుకూడా బాగుంది, బాపూ!

వెం.స్వా: నువ్వు చేసే పనికూడా బాగుండాలి. గుట్టుగా చెయ్యి. ఈ విషయం ఎవరికీ తెలియకూడదు.

పిచ్చయ్య: సిత్తం. మరి తమరు నా పని. . .?

వెం.స్వా: నిమిషాల్లో చేసి పెడతాను. బండి సరిగ్గా రెండు గంటలకి వస్తుంది. రౌడీగాళ్ళకి ఈ ఫోటో చూపించి, గుర్తులు సరిగ్గా చెప్పు. జాగర్త.

పిచ్చయ్య: సిత్తం. వస్తాను, బాపూ! దండాలు. (వెళ్ళిపోతాడు)

(రెండు క్షణాల తరవాత లోపలినించి నాగభూషణం వస్తాడు.)

నాగ: వెంకటస్వామిగారూ! అంతా బయటకు వెళ్ళి పోయినట్లున్నారు?

వెం.స్వా: అవునండీ. రండి, రండి. అనుకున్నట్లు ఏర్పాట్లన్నీ చేశాను.

నాగ: ఏమిటీ? ఇంతలోనే అన్నీ చేశారా?

వెం.స్వా: ఎంతండీ, డబ్బుండాలే గాని, మట్టి కొట్టుకు పోయిన వెధవనికూడా మినిస్టర్ని చెయ్యొచ్చు.

నాగ: ఏర్పాట్లంటే ఏమిటి చేశారు?

వెం.స్వా: (ప్రభాకరాన్ని మెత్తగా చిదగ్గొట్టి, మన ఆఫీసుకి రాకుండా తిన్నగా హాస్పిటల్‌కి తీసుకు పొమ్మని చెప్పాను. స్పృహ వచ్చేసరికి గురుడికి అసలు విషయం అర్థం అవుతుంది. చస్తే ఉద్యోగం చెయ్యనని ఊరొదిలి పారిపోతాడు. తరవాతకూడా మరెవడూ గుండెనిబ్బరంతో రాలేడు ఆఫీసరుగా. అప్పుడు మీరే పెర్మనెంటు ఆఫీసరు.

నాగ: ఆలోచన బాగానే ఉంది. కానీ, మన గుట్టు బయటపడితే మన కీ ఉద్యోగాలు ఉండవు.

వెం.స్వా: వెంకటస్వామి ఏం చేసినా అంత తెలివితక్కువగా చేయడండీ. ముందూ వెనకా బాగా ఆలోచిస్తాడు. వంద రూపాయలకి వ్యవహారం కుదిర్చాను. మనం చెయ్యాల్సిందల్లా ఒక్కటే— గురుడు హాస్పిటల్లో చేరగానే మనం వెళ్ళి బోలెడంత సానుభూతి కురిపించాలి.

నాగ: ఆల్‌రైట్.

వెం.స్వా: వంద రూపాయలు, సార్

నాగ: అంతా సవ్యంగా జరిగితే ఫరవాలేదు. (వంద రూపాయలు ఇస్తాడు.)

వెం.స్వా: మీరు ధైర్యంగా ఉండండి. మనం నాలుగు గంటలకి హాస్పిటల్‌కి వెళ్ళాలి.

నాగ: ఆల్‌రైట్. ఆల్‌రైట్. (లోపలికి వెళ్ళిపోతాడు)

రాం: (బయటనుండి వస్తూ) గురువుగారూ! నే నంతా విన్నానండీ. ఇది వైష్ణవమాయ కాదుకదా?

వెం.స్వా: వైష్ణవమాయ కాదు. మానవమాయ. మామూలుగా మనిషిలో అసలు రంగులు. తన సీటు పోతుందని పలికిన నీతులన్నీ పక్కకు పెట్టి ఈ పనికి పూనుకున్నాడు. నా సాయం కోరాడు.

రాం: నాగభూషణం తలకే రంగు పూస్తాడని అనుకున్నాను. కానీ, ఇలా మనసుకికూడా రంగు పూసుకుని మాట్లాడతాడని నాకు తెలీదు సుమండీ.

వెంకటస్వామి: ప్రతి వ్యక్తిలో ఇద్దరు మనుషులుంటారోయ్! ఒకడు తన కోసం బతికేవాడు. మరొకడు సంఘం కోసం బతికేవాడు.

రాంబాబు: దొరికాడు దొంగ. ఎప్పుడైనా నన్ను అనవసరంగా అంటే నా తడాఖా చూపిస్తాను. నాకు ఒళ్ళు మండిందంటే ఎడా పెడా రెండు చెంపలు వాయించేస్తాను.

వెంకటస్వామి: రాంబాబూ! ఆ దూకుడే వద్దు. ఇప్పుడు నాగభూషణం మన చేతిలో మనిషి.

రాంబాబు: అవునా? మీ చేతిలో అతను డబ్బుంచి నట్లుంది. ఏమాత్రం తీసుకున్నా రేమిటి? మొత్తానికి అసాధ్యులండీ మీరు. అతని దగ్గర కూడా ఫీజు లాగారు.

(వెంకటస్వామి జేబులో డబ్బు పెట్టుకుంటాడు.)

వెంకటస్వామి: (మాట మారుస్తూ) ఫీజూ లేదూ, పాడూ లేదు. నీకో మంచి కబురు చెప్పాలని మరిచిపోయానోయ్.

రాంబాబు: ఏమిటండోయ్ ఆ తాయిలం కబురు?

వెంకటస్వామి: తాయిలం లాంటి కబురే అది. నీ మనసులో ఆ అమ్మాయి మీద ఏదో ఉద్దేశం ఉందన్నావుగా. మధ్యాహ్నం అది కావేయ్.

రాంబాబు: ఎలాగండీ?

వెంకటస్వామి: ఎలాగని ఆలోచిస్తే, ఆ గిరీశంగాడు నీ బ్యూటిఫుల్ యంగ్ విడోని పెళ్ళి చేసుకుంటాడు.

రాంబాబు: అలా పిల్లేడు. అలాగ మీతో ఎవరు చెప్పారండీ?

వెంకటస్వామి: ఇందాక నాతో అమ్మడు చాలా పెద్ద కథ చెప్పింది. అందుకే నిన్ను హెచ్చరిస్తున్నాను.

రాంబాబు: (మాట్లాడడు.)

వెంకటస్వామి: మధ్యాహ్నం నేను ఇంటికి వెళుతున్నాను. రెండు గంటలు లేటుగా వస్తాను. నాగభూషణం గారు లోపల, పిచ్చయ్య బయట ఉంటారు. ఈ గడిలో నువ్వు గుట్టుగా నీ వ్యవహారం చక్కబెట్టుకోవచ్చు.

రాంబాబు: థాంక్యూ, గురువుగారూ! థాంక్యూ వెరీ మచ్.

(స్టేజీమీద లైట్లు ఆరిపోతాయి. రెండు క్షణాల తరవాత మళ్ళీ వెలుగుతాయి. అదే చోటు. లక్ష్మి టైపు చేస్తుంది. రాంబాబు మేగజైన్లు తిరగేస్తూ ఉంటాడు. మధ్య మధ్య ఆమె వైపు క్రీగంట చూస్తుంటాడు. మరెవరూ ఉండరు.)

రాంబాబు: ఏమిటండీ? బొత్తిగా మాట్లాడకుండా పని చేస్తున్నారు.

లక్ష్మి: కొన్ని అర్జంటు లెటర్స్ టైపు చేస్తున్నానండీ.

రాంబాబు: చూడండీ! ఉదయం నుండి మీకు అర్జంటుగా ఓ మంచి కాంప్లిమెంటు చెప్పాలని చూస్తున్నాను కానీ, మీరు ఛాన్స్ ఇవ్వడం లేదు.

లక్ష్మి: ఏమిటో అది?

రాంబాబు: చందమామకి మచ్చలా నిన్నటివరకు మీ మొహంలో ఏదో లోపం కనిపించేది. ఈ రోజు ఏ మచ్చ లేని చందమామలా వింతో అందంగా కనిపిస్తున్నారు. ప్రామిస్.

లక్ష్మి: (రాంబాబు వైపు వింతగా చూస్తుంది.)

రాంబాబు: కరక్ట్. దీపకళిక లాంటి ఆ తిలకం మీ కెంతో అందం తెచ్చింది.

లక్ష్మి: మీ కాంప్లిమెంటుకి చాలా థాంక్స్.

రాంబాబు: (సీట్లోనుంచి లేస్తాడు) లక్ష్మిగారూ, మీతో ఓ విషయం మాట్లాడాలి.

లక్ష్మి: ఎవరి విషయం?

రాంబాబు: పెర్సనల్ విషయం లెండి. చెప్పమంటారా?

లక్ష్మి: చెప్పండి.

రాంబాబు: చందమామ లాంటి ఓ అందమైన అమ్మాయిని ప్రేమించాను.


లక్ష్మి: అబ్బో! మీరు ప్రేమించారా?

రాంబాబు: ఏం, నేను ప్రేమించకూడదా?

లక్ష్మి: అదికాదు. . . ఆ అమ్మాయి మిమ్మల్ని ప్రేమించిందా?

రాంబాబు: తెలీదు.

లక్ష్మి: (టైపుమిషన మీది పేపర్లు తీస్తుంది.) బాగుంది. తెలీకుండా ఎన్నాళ్ళు ప్రేమించు



## హృదయ ద్వారాలు

గుండెలో ఎక్కడో దాగిన నిగూఢ రహస్యాలను సన్నని కళ్ళు బయట పెట్టేస్తాయి.

—ఎల్. ఇ. లాండన్

## అవి

కళ్ళు చెప్పినన్ని కథలు ఏ కావ్యాలు చెప్పవు. అవి మధుర గీతాలు. అవి అవ్యక్త గానాలు.

—డా వెనాంట్

## ప్రధానం

సృష్టి మొత్తంలో 'కన్ను' చాలా గొప్పది. కంటిచూపుతో చెప్పలేని విషయం లేదు. ఏ భాష వ్యక్తం చేయలేని భావాలను చూపు వ్యక్తం చేస్తుంది.

—ఎమర్సన్

## కళ్ళు

ఆడవారి కళ్ళు అగ్ని గోళాలు. అవి జ్వలిత జ్వాలలు.

—షేక్స్పియర్

---

కుంటూ వెళ్ళిపోతారు?

రాంబాబు : మధ్యలో ఓ రాహువుగాడు తయారై, ఆ చందమామను దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నాడు.

లక్ష్మి: వెంటనే మీరు కేతువులా విజృంభించండి. పోటీలో చందమామను దక్కించుకోండి.

రాంబాబు : మీ సలహా బాగానే ఉంది కానీ, పోటీలంటే నా కిష్టం ఉండదు.

లక్ష్మి: అదేం, పాపం?

రాంబాబు : ఇప్పుడు నేను ప్రేమించడం మానుకున్నాను.

లక్ష్మి: మరి ఇప్పుడు ఏం చేస్తున్నారట?

రాంబాబు : మనసు పడుతున్నాను.

లక్ష్మి: (నవ్వుతుంది.) బాగుందండీ. ఒకప్పుడు ప్రేమించారు. ఇప్పుడు మనసు పడుతున్నారు. రేపు ఏం చేస్తారో? (మళ్ళీ నవ్వుతుంది.) ఇంతకూ ఆ చందమామ ఎవరండీ, రాంబాబు గారూ?

రాంబాబు : ఎవరో అయితే, మీతో ఎందుకు చెప్తాను?

లక్ష్మి: అంటే? (తెల్లబోతుంది.)

రాంబాబు : చూడండీ! మీకంటే అందంగా, చందమామలా ఎవ రున్నారు? చందమామలా అందంగా ఉన్న మిమ్మల్ని నేను కోరుకోవడం తప్పంటారా? (నవ్వుతాడు.)

లక్ష్మి: ఏమిటి మీరు మాట్లాడుతున్నారు?

రాంబాబు : పర్సనల్ విషయం మాట్లాడుతున్నాను. (ఆగి) లక్ష్మి గారూ! వ్రతం చెడినా ఫలం దక్కాలంటారు. మీరంటే నాకు చాలా చాలా ఇష్టం. మనసులో కోటి కోరికలు పెట్టుకున్నాను. కానీ, నా దెవడో టామ్ డిక్కీ హారీ గాడు మధ్యలో దూరి నా కన్యాయం చేస్తున్నాడు.

లక్ష్మి : మీ ఉద్దేశం?

రాంబాబు : ఇప్పుడు నా ఉద్దేశం ఒక్కటే! అతనికి చేరువయ్యే ముందు — ఒక్కసారి మీరు నా చేతుల్లోకి రావాలి.

లక్ష్మి : షటప్. హద్దు మీరితే గుణపాఠం చెప్పాల్సి వస్తుంది. . . నువ్వు నన్ను ప్రేమించావా? అబద్ధం. చాటుగా నా మీద నువ్వు ఎలాంటి కట్టు కథలు అల్లావో? నన్ను ప్రతిక్షణం మింగుతున్నట్టు ఎందుకు చూస్తావో? నాకు తెలుసు. ఉద్యోగాలు చేసే అమ్మాయిలు బజారులో బేరంచేసి కొనుక్కొనే వస్తువులు కాదు. మైండ్ దట్. డబ్బుతో దిష్టి బొమ్మను చేయాలని ప్రయత్నించకు.

రాంబాబు : డబ్బుతో నువ్వు లొంగవు గనుకే ఇన్నాళ్ళూ ఓపిగ్గా ఎదురుచూశాను. కానీ, కాలం ఆగడం లేదు. పున్నమి దాటితే చందమామ చీకటిలోకి జారిపోతుంది. అందుకే ఈ రోజు నేను ఏమిటో బయటపడ్డాను.

లక్ష్మి : బయటబడి విషాన్ని కక్కుతున్నావు.

రాంబాబు : విషాన్నికాదు— విషయాన్ని. అతను నిన్ను ప్రేమించినా, నువ్వు అతణ్నే పెళ్ళి చేసుకున్నా నాకు అభ్యంతరం లేదు. నన్నర్థం చేసుకొని, నా కోరికను అప్పుడంటే నీకు ఎలాంటి చిక్కులు ఉండవు. కాదంటావా? మీ ఇద్దరూ ఒక్కటి కాలేరు. వేరుకాకుండా నీ నీడలా తిరిగి, నిన్ను సాధిస్తాను.

లక్ష్మి : యూ ఇడియట్. బ్రూట్.

రాంబాబు : (లక్ష్మిని అదిమి పట్టుకుంటాడు) ఏం కూశావు? నేను ఇడియట్నా? బ్రూట్నా? పెంకిగా మాట్లాడితే ఇక్కడే, ఇప్పుడే సంధ్యారాగం చేస్తాను.

(ఇద్దరూ పెనుగులాడతారు.)

లక్ష్మి : ఊఁ, మర్యాదగా విడిచిపెట్టు.

రాంబాబు : నెవర్. నువ్వు నా చేతుల్లో ఉండాల్సిందే! (లక్ష్మి రాంబాబుని ఎడా పెడా కొడుతుంది. లోపలినించి నాగభూషణం వస్తాడు.)

నాగభూషణం : (కోపంగా) మిస్టర్ రాంబాబూ? ఏమి టీ న్యూసెన్స్?

రాంబాబు : (ఉక్రోషంతో) నాన్సెన్స్. ఈ నీ స్నేహిడు రమ్మన్నాడు.

(రాంబాబు నాగభూషణాన్ని ఎడాపెడా కొడతాడు. అతను ఆశ్చర్యపోతాడు.)

లక్ష్మి : సార్! వీడు పచ్చి దుర్మార్గుడండీ!

నాగభూషణం : ఫూల్. ఆఫీసర్నే—నన్ను కొడతావా? గెటవుట్. నిన్ను డిస్మిస్ చేస్తున్నాను. ఫో బయటికి.

రాంబాబు : నన్ను ఇంటికి పంపిస్తే, నిన్ను కటకటాల వెనక్కి పంపిస్తాను. నువ్వు ఆఫీసరువి కావచ్చు. కానీ, నీ అసలు రూపం నాకు బాగా తెలుసు.

నాగభూషణం : ఏమిటీ నీకు తెలిసింది?

రాంబాబు : చెప్పమంటావా? కొత్తాఫీసరు ప్రభాకరం గార్ని ఈ ఆఫీసుకి రానివ్వకుండా స్టేషన్ నుండి సరాసరి ...

నాగభూషణం : స్టూపిడ్. ఎవరు చెప్పారు నీ కిదంతా?

రాంబాబు : చెప్పవలసిన వాళ్ళే. నన్నాపకు. మర్యాదగా నీ రూమ్‌లో కూర్చో. లేదంటే? రైల్వే స్టేషన్‌లో జరగబోయే బృహత్కార్యం పోలీసు స్టేషన్‌కి చేరుకుంటుంది.

నాగభూషణం : (ఆందోళనగా) రాంబాబూ!

రాంబాబు : క్విట్ ది ప్లేస్.

లక్ష్మి : సార్! ఏమి టిది?

నాగభూషణం : (తల వంచుకుంటాడు మౌనంగా. వెంకటస్వామి బయటినుండి వస్తాడు.)

లక్ష్మి : ఎక్కొంటెంటుగారూ! ఆఫీసులో మీ రెవరూ లేరని ఈ ఫూల్ నన్నల్లరి చేశాడు. అడగటానికి వచ్చిన ఆఫీసరుగారి మీద చెయ్యి చేసుకున్నాడు.

వెంకటస్వామి : అప్పుడంత పని చేశా డన్న మాట.

నాగభూషణం : వెంకటస్వామిగారూ! ఇతనికి మీరేం చెప్పారు?

రాంబాబు : నువ్వు చేతిలో మనిషివని చెప్పారు.

వెంకటస్వామి : నాగభూషణంగారూ! ఏదో రాంబాబుకి తెలిసిపోయిందని కంగారు పడతారు దేనికి? ఏమీ అతనికి తెలీదు. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకపోతే— మన జోలికి ఎవరూ రారు. నిబ్బరంగా ఉండండి. (ఆగి) చూడండీ! రాంబాబు కుర్రోడు. వేడి రక్తం ఉరకలు వేస్తుంది. హుషారు కావాలంటుంది. అమ్మాయి కావాలని ముచ్చట పడుతున్నాడు. అతని ముచ్చట మధ్యలో మనం ఎందుకు దూరాలి? పెద్ద మనుషుల్లా మనం దూరంగా ఉండాలి.

లక్ష్మి : ఎక్కొంటెంటుగారూ! మీరేనా మాట్లాడుతున్నారు? కన్న తండ్రి లాంటి వారని — నా కథలు మీకు విన్నవించాను. నా కన్నీళ్ళు చెప్పుకున్నాను. మీ సలహాలు అడిగాను.

వెంకటస్వామి : అన్నీ నిజమే. కాదంటానా? రాంబాబు నిన్ను ప్రేమించడం నిజం. అతనితో నువ్వు సరదాలు తీర్చుకోవా లనుకోవడం నిజం. నా సలహాలు అడిగింది నిజం. ఈ రోజు మీ ఇద్దరి మధ్య ఏవో స్పర్థలు వచ్చి, పేచీ పడటమూ నిజమే. ఏది నిజం కాదు? అన్నీ నిజాలే! చూడమ్మాయ్! గోలచేస్తే నువ్వే అల్లరి పాలవుతావు.

లక్ష్మి : వెంకటస్వామీ! నువ్వు నయవంచకుడివి. డబ్బు కోసం గడ్డిమాత్రమే తింటా వనుకున్నాను కానీ, అందమైన అబద్ధాలతో ఆడపిల్లల జీవితాలు నాశనం చేయటానికి కూడా సిద్ధ పడతావని ఊహించలేదు.

పిచ్చయ్య : (బయటనుండి వస్తూ) అంతేకా దమ్మగారూ! ఆ బాపు పేరాలు తీయించడానికి మనుషుల్ని కూడా బెత్తాయిస్తాడు.

(పిచ్చయ్య బట్టల నిండా రక్తం ఉంటుంది. అంతా ఆశ్చర్యంగా చూస్తారు.)

(సశేషం)

(క్రిందటి సంచిక తరువాయి)

వెంకటస్వామి : ఒరేయ్, ముసిలాడా! ఏమిట్రా ఇది?

పిచ్చయ్య: తమరు సెప్పినట్టు సెయ్యనేదు, బాపూ! మా యింటిలో రవుడీ నాయాల్లు ఒకడూ దొరకనేదు. ఏటి సెయ్యాల? నానే సేసని కెళ్ళాను. కొత్త బాపుని మెత్తగా సిదగ్గొట్టి, ఆసుపత్రికి యీడుసుకు పోవా ఉనుకున్నాను. ఏదీ? మా పెంకోడు. బింకం మీ దున్నాడేమో—సివరిదాకా సెప్పు దెబ్బలు కొట్టి, సావగొట్టేదాకా సాగుతూనే ఉన్నాడు, బాపూ!

లక్ష్మి : తాతగారూ! వాళ్ళు చెప్పారని — అంత ఘోర మైన పని చేశారా?

పిచ్చయ్య : ఏటి సెయ్య మంటారమ్మా? ఆ పని సేస్తే గాని నా పని సెయ్య నన్నాడీ ఎంకటసామి బాపు. తప్పనేదు. ఒప్పుకున్నాను. నాకేటి? సచ్చే ముసిలోణ్ణి. సచ్చే దాకా పూట కిన్ని మెతుకులు దొరికితే సాలు. జెయిల్లో నాకా పాటి కూడెడతారు. పని చేసినందుకు ఈ బాపులు మా కుటుమానానికి డబ్బిస్తారు. ఆ డబ్బుతో అళ్ళకి గడుస్తాది.

లక్ష్మి : దారుణం. మీ స్వార్థంకోసం ఈ అమాయ కుణ్ణి ఉపయోగించుకొని, ఓ వ్యక్తి నిండు ప్రాణాలు బలి తీసుకున్నారు. అన్యాయం.

వెంకటస్వామి : ఏమిటమ్మాయ్! నీ కేమైనా మతి పోయిందా?

లక్ష్మి : అవును. పూర్తిగా మతిపోయింది. ఈ ఆఫీసులో ఒక్క క్షణం కూడా పని చేయలేను. వస్తాను. ( వెళ్ళబోతుంది. )

పిచ్చయ్య : అమ్మగోరూ! ఎళ్ళకండి. ఈ బోగోతం సూసి మరెళ్ళండి. ( ఆమెను వారిస్తాడు. )

నాగభూషణం : వెంకటస్వామిగారూ! ఈ ముసలి పీనుగు మనకు ప్రమాదం తెచ్చాడండీ.

వెంకటస్వామి : ఏడ్చాడు. వాడేమిటి? మనకు ప్రమాదం తేవడం ఏమిటి? మీకూ మతిపోయిన ట్టుంది. ( పిచ్చయ్య వేపు తిరిగి ) ఏరా, ముసిలాడా! నీకు పిచ్చెత్తిందా? ప్రభాకరం గార్ని చంపమని నేను నీతో చెప్పానా? డర్టీ రాస్కెల్. ఎవర్నో ఎందుకో ఖూనీచేసి, ఇలా మమ్మల్నిం దర్నీ ఇరికించాలని ప్లాన్ వేశావా? ఓరి దొడ్డమ్మా! నీకూ తెలివి తేటలున్నాయి రోయ్. ధర్మరాజు లాంటి ఆఫీసరుగారు వస్తున్నారని తెలిసి, ఎంతో సంతో షించాం. పెద్ద స్వాగతం ఇవ్వాలని ఆలోచించాం.


రాంబాబు : అవును. నేను దండలకి ఆర్డరు కూడా ఇచ్చాను.

నాగభూషణం : ఆఫీసరుగార్ని తీసుకు రావడానికి కారు కూడా సిద్ధం చేశాను.

వెంకటస్వామి: నరసయ్యా! నరసయ్యా! (కాలింగ్ బెల్ కొడతాడు. )

నరసయ్య : ఎక్కడవుంటు బాబూ! ( వస్తాడు. )

వెంకటస్వామి: ఈ ముసిలాణ్ణి బయటకు గెంటరా.



ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః
చిత్రం — ఎమ్. వెంకటేశ్వరరావు (మద్రాసు—17)

ల
ం
చ
ం

-శ్రీరాజ్

నాగభూషణం : ఈ పిచ్చి వెధవని లాక్కుపో.

రాంబాబు : ఈ ఖూనీకోరు రాస్కెల్ని తన్ని తగులు.

పిచ్చయ్య : సూడండమ్మగోరూ! ఈ ఆఫీసులో ఎంతయుక్యం ఉందో?

నరసయ్య : ఒరేయ్, పెద్దోడా! కదలా. అక్కడ మాటాడితే నీ ఎముక విరిగిపో, జెయిలు చేయించగలను. మామూలుగా నడు బయటికి.

పిచ్చయ్య : నాను కదల్ను. ఎంకటసామి బాపూ! అమీను బాపుతో సెప్పి, బేగి నా డబ్బు నా కిప్పించి. ఇప్పుడాక నా నెళ్ళను.

నాగభూషణం : వెళ్ళకపోతే — మ మ్మెవర్నో చంపా నన్నావే ...

పిచ్చయ్య : కొత్త బాపు గోర్ని — పెబాకరంగోర్ని!

నాగభూషణం : ఎవర్నో చంపావుగా. అది చెప్పి నిన్ను పోలీసులకి అప్పగిస్తాను.

నరసయ్య : ఓరి దేవుడోయ్. మామూలుగా ఈ ముసిలోడు ప్రభాకరం బాబును చంపేశాడా?

వెంకటస్వామి : అవున్రా. అసలు అతను నీకేం అపకారం చేశాడనో?

పిచ్చయ్య: 'అవున్రా' అని అనకండి, బాపూ! తమరు ఉపకారం చేస్తానన్నారు గాబట్టే ఈ పాపిష్టి పనికి పూనుకున్నాను. నా కొడుకు కష్టం డబ్బు ఇప్పించమని మీ కాళ్ళా వేళ్ళా పడ్డాను. లంచం ఇస్తేగాని నాబడ లేదన్నారు. పని నడ దన్నారు. లంచం ఇచ్చుకోలేనోణ్ణి. 'లంచం ఇచ్చుకోలేను, బాపూ' అని సెప్పుకున్నాను. తమరు దరమ ప్రెబువులు. కనికరించి ఉపాయం సెప్పారు— ఆ పని చేస్తే నీ పని చేస్తా నా అని. సెప్పినట్టు చేశాను. మీ కద్దు నేకుండా చేశాను ... బాపూ! మాట తిరక్కుండా



సపట్ మలామ్

తామర, గజ్జి, విడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను
పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్లు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్,
బకింగ్‌హాంపేట, విజయవాడ—2.


నా పని చేసి పెట్టండి. ఉద్యోగం ఎందుకు.
ఏలయలూ ... గొడవలూ ఎందుకు, బావు?

వెంకటస్వామి : ఆదేమ్, ముసిలాడా! ఏది లోపలని తిరుగుతున్నావు. ఏ పని చేసిపెట్టనని బ్రతిమాలుతున్నావు. క్షణం తీరికలేక ఏ పని వేయలేక — 'బాబూ! రెండు రోజులు ఆగు' అని చెప్పినాగానీ ఎండు ప్రాణాలు తీయగాని చెప్పరేదు కాం. ప్రధానంగా రంటే ఎవ్వరో! ఆమడ మా ఆఫీసరు. అతని వల్ల నాకు కలిగే కష్టం ఏమిట్రా!

పిచ్చయ్య : అది మాకూ, పండుగల్లా ఆ రాత్రుడికి తెల్సు.

వెంకటస్వామి : అసలు విస్మయం నా ప్రాణం ఒడ్డున అయింది. నీ పని జరగాలని ఆ ఆఫీసరు గార్ని పిల్చావేసి, ఆ దుకాణంలో మమ్మల్ని ఇరికించి ... లోకి లాగాలని ప్రయత్నం ... డాన్స్ ...

పిచ్చయ్య : మీరు బలే గడుసోళ్ళు, బావూ! (... తాడు.) మీ ఆఫీసు బాసెవరు? ఆ పేర్ ఎవరు? నా కేటి తెల్సు? అన్నీ నా పేర వేయించుకుని — ఇప్పుడు ఏదేనా పాలు తిప్పుతున్నారు.

వరసయ్య : అంతా బలే బలేగా ఉందే?

రాంబాబు : గురుప్పగారూ! వాడు వాగుతుంటే ఉరు కుంటా రెందుకు? ఏడా పేడా రెండు దెబ్బలు వాయించి, పోలీసులకి అప్పగించండి ఓల్డ్ బాస్టర్డ్‌ని.

వెంకటస్వామి : తప్పదు. మరి మనం ప్రభాకరం గార్ని హతమార్చిన వీడ్ని పోలీసులకి అప్పగించాలి. ఆ తరవాత ఉరికంబం ఎక్కించాలి.

పిచ్చయ్య : ఎక్కిస్తారు, బావూ! మీ బుద్ధి తెలవస్తుంది.

వెంకటస్వామి : నాగభూషణం గారూ! ఈ విధంగా నిర్వాకం పోలీసులకి చెప్పాలి. అర్జంటుగా ఈ హంతకుణ్ణి పట్టుకోమని రింగ్ చేయండి.

( నాగభూషణం ఫోన్ చేయాలని ప్రయత్నిస్తాడు. )

పిచ్చయ్య : మిస్టర్ నాగభూషణం! ఆర్ యూ గోయింగ్ టు రిపోర్ట్ ది మేటర్ టు ది పోలీస్?

( పిచ్చయ్యలో మార్పుకి అంతా విస్మయిస్తారు. )

వరసయ్య : ఏటో, పెద్దోడు పెద్ద ఆఫీసర్లా ఇంగ్లీషులో డాం చేస్తున్నాడు?


పిచ్చయ్య : అవును. మీరు పదిలించుకోవాలి కొత్త ఆఫీసర్ని. మీ రనుకున్నట్టు చావకుండా, బ్రతికున్న ప్రభాకరాన్ని. (గడ్డం, మీసం తీస్తాడు.)

నాగభూషణం : ( సంశయంగా ప్రభాకరం వేపు చూస్తుంటాడు. )

ప్రభాకరం : అనుమానంగా ఉందా? ( జేబులోనుంచి ఆర్డర్సు, ఐడెంటిటీ కార్డు తీసి ఇస్తాడు.)

నాగభూషణం : ( భయంగా ) సార్! మీరా? ...

ప్రభాకరం : ఏం—నమ్మకం లేదా?

టానిక్‌లో ఏవేవి వున్నాయన్నది కాదు ముఖ్యం.
అది మీ శరీరానికి చేకూర్చేది ఏమిటన్నదే ప్రధానం.

సింకారా ప్రత్యేకంగా తయారు చేయబడ్డ టానిక్. 34 ఓషధులనుంచీ తయారు చేసిన, సహజ ధాతువులతో కూడిన టానిక్, సింకారా. ఇది ఆహారం పూర్తిగా ఇమిడి, బాగా జీర్ణం అవడానికి దోహదం చేస్తుంది. ఈ విధంగా మీరు తీసుకునే ఆహారంవల్ల మీకు మరింత ఎక్కువగా పుష్టి కలుగుతుంది. అదే కాకుండా సింకారాలోనే వున్న విటమిన్‌లూ, ఖనిజ లవణాలూ మీకు మరింతగా బాగా చేకూరుతాయి.



సింకారా

Hamdard విటమిన్‌లూ, ఓషధులతో, కుటుంబంలో అందరికీ మేలుచే అపూర్వమైన టానిక్.

సింకారా మీ శరీరానికి ఎక్కువగా ప్రయోజనం చేకూరుస్తుంది.

HT-HDC-3791A-TEL

లక్ష్మి : ( ఆనందంగా ) సార్! మీరు ...

ప్రభాకరం : అవునమ్మా! నేను పిచ్చయ్యను కాదు. ప్రభాకరాన్ని. ఈ ఆఫీసులో జరుగుతున్న దురాగతాలన్నీ సర్కిల్ ఆఫీసులో నాకు ముందుగానే తెలిశాయి. మొదటే నేను ఆఫీసరుగా వస్తే, వీళ్ళ నిజస్వరూపాలు బయట పడవు. అందుకే పిచ్చయ్యగా మారాను. ( ఆగి ) పిచ్చయ్య లాంటి అమాయకులకి ఇస్తేగాని, అడిగి తీసు కోవడం తెలీదు. అతని కొడుకు పోయి ఏడాది దాటినా, అతని కివ్వవలసింది ఇంతవరకు సెటిల్ చెయ్యలేదు. అంతే కాదు — పిచ్చయ్య కొడుకు లాంటి ఎందరో అభాగ్యుల బతుకులు ఈ ఆఫీసు ఫైళ్ళలో చిక్కుకున్నాయి. వాళ్ళ కన్నీళ్ళు కనిపించకుండా, వాళ్ళ ఏడుపులు విన బడకుండా ఎర్ర టేపుతో కట్టి ఉంచారు. ఆ ఫైళ్ళకి చలనం ఉండదు. డబ్బు ఖర్చు పెడితే, లంచం ఇస్తే విముక్తి కలుగుతుంది.

నాగభూషణం : క్షమించండి, సార్!

ప్రభాకరం : నువ్వు బాధ్యత వహించవలసిన వ్యక్తివి. కానీ, నీకు బాధ్యత లేదు. పదవీ వ్యామోహం ఉంది. ఆ సీటు పోకుండా రాత్రీ పగలూ ఆలోచించడమే నీ ఉద్యోగం. పైకి మాత్రం నీతిగా, నిజాయితీగా మాట్లాడగలవు. కానీ, నీలో మచ్చుకైనా నీతీ, నిజాయితీ లేవు.

నాగభూషణం : నా పొరపాటును క్షమించండి, సార్!

ప్రభాకరం : డోంట్ బి ఎ రాస్కెల్. ( రెండు క్షణాలు ఆగి ) ఈ ఆఫీసుకి పెద్ద ఎస్టేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ మిస్టర్ వెంకటు స్వామి. ఈ దేశంలో మనిషి ప్రాణాన్ని కూడా లంచంగా అడిగిన ఘనత ఇతనికే మొట్టమొదట దక్కింది. వెరీ వెరీ ఫెంటాస్టిక్. లంచం ఇస్తే ఎలాంటి పనయినా చాలా పాలిష్డ్‌గా చేస్తాడు. అబద్ధాలతో అమాయకుల్ని ఉరికంబాలు కూడా ఎక్కించగలడు.

వెంకటుస్వామి : మహాప్రభో! మరి అనకండి. మీ కాళ్ళు పట్టుకుంటాను. నన్ను మన్నిం చండి, సార్!

ప్రభాకరం : యూ ఆర్ ఎ విలన్. నో ఎక్స్క్యూజ్, నో పార్డన్. ( రాంబాబు వేపు తిరిగి ) హల్లో, మేన్! ఆఫీసుల్లో పనిచేసే అమ్మాయిల్ని కొనడం చాలా తేలిక కదూ?

రాంబాబు : ( తల వంచుకుంటాడు. )

ప్రభాకరం : ఏం మాట్లాడవు? సిగ్గు ముంచుకొచ్చిందా? ఇంట్లో పరిస్థితులు బాగాలేక, జీవితం గడవడంకోసం ఉద్యోగం చేయడానికి వచ్చిన ఆడపిల్లను నీతో సమానంగా గౌర వించక, అక్రమంగా ప్రవర్తించావు. నీ లాంటి పెడపురుగుల్ని క్షమించకూడదు. నీలాంటి దుర్మార్గుల వల్ల ఆఫీసులో పనిచేసే ఆడపిల్లలకి రక్షణ ఉండదు.

రాంబాబు : ఇలాంటి తప్పుడు పనులు ఎప్పుడూ చెయ్య నండి. లక్ష్మిని నా సిస్టర్‌లా చూసు కుంటానండి.

ప్రభాకరం : డోంట్ ఎక్స్‌హిబిట్ యువర్ డిస్నెస్.

వరసయ్య : సార్! నన్ను మన్నించండి. నేను చిన్నోణ్ణి. నిమ్మళ్ళి పెద్ద పెద్ద మాట లన్నాను. మామూలుగా మరెప్పుడూ తప్పు చెయ్యను, సార్!

ప్రభాకరం : అవును, నువ్వు చిన్నవాడివే. అయినా, పెద్దవాళ్ళకి కూడా పెద్ద పెద్ద సలహాలు ఇవ్వగల కెపాసిటీ నీ కుంది. ఎంతైనా గవర్నమెంటు సారా తాగలవు. ఎంత సేపైనా గవర్నమెంటు మీద టెక్స్ట్ ఇవ్వగలవు.

వరసయ్య : బుద్ధి గడ్డితిని పాడుకూతలు కూశాను, సార్!

ప్రభాకరం : ఈ ఆఫీసులో చిన్నవాళ్ళు మొదలుకొని పెద్దవాళ్ళవరకు గడ్డి తింటున్నారు. ( ఒక్కొక్కళ్ళని చూపిస్తూ ) అతనికి పదవి అంటే ప్రేమ. ఇతనికి లంచాలంటే ఇష్టం. అతనికి అమ్మాయిలంటే సరదా. మరొకరికి మందంటే మజా... ఇదీ ఈ ఆఫీసు వాతావరణం. ఆఫీసుకి వస్తు న్నారు. జీతాలు తీసుకుంటున్నారు. కానీ, పని చేయటానికి కాదు. మీరు వచ్చి నందుకు మీ స్వార్థాన్ని పెంచుకుం టున్నారు. ఎందరో అమాయకుల్ని ఏడిపి స్తున్నారు. ఈ పది రోజులు మీ మధ్య ఓ పిచ్చి వెధవలా తిరిగి, చాలా నిజాలు తెలుసుకున్నాను. మీలాంటి స్వార్థపరులు, బుద్ధిహీనులు ఆఫీసుల్లో ఉండకూడదు. ఉంటే ఆఫీసుల్లో అవినీతి తప్ప మరేమీ ఉండదు.

> **సగం మనిషి**
>
> ఎప్పుడూ కోపంగా ఉండేవాడు, ఎప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉండే వాడు పరిపూర్ణుడు కాడు.
>
> —లీ హంట్

నాగభూషణం : నిజమే, సార్, నన్ను క్షమించండి.

వెంకటుస్వామి : సార్! నేను వెధవనని ఒప్పుకుం టున్నాను.

రాంబాబు : లక్ష్మి గార్ని ఎప్పుడూ అవమానించను, సార్!

ప్రభాకరం : యూ ఆర్ ఆల్ వల్చర్స్. బతికున్న మను షుల్ని కూడా తినగలిగే రాబందులు మీరు. మిమ్మల్ని ఊరికే వదిలిపెడితే, అందరికీ ప్రమాదమే. ఈ దేశానికి కూడా ప్రమాదమే!

వెంకటుస్వామి : మహాప్రభూ! అంత పనిమాత్రం చెయ్య కండి. పిల్లలు గలవాణ్ణి. ( ప్రభాకరం కాళ్ళమీద పడతాడు. )

రాంబాబు : ఈ ఉద్యోగం లేకపోతే నేను బతకలేను, సార్! ( అతనూ ప్రభాకరం కాళ్ళకి అడ్డంగా పడతాడు. )

నాగభూషణం : సార్! ఇవి చేతులు కావనుకోండి. ( ప్రభాకరం చేతుల పట్టుకుంటాడు. )

వరసయ్య : బాబూ! ఎప్పుడూ తాగి ఆఫీసుకి రానండి. అమ్మతోడు. ( చేతులు ఎత్తుతాడు. )

ప్రభాకరం : డోంట్ బి కన్నింగ్. ఊఁ! వదలండి. ( ఆఫీసు రూమ్‌వేపు దారి తీస్తాడు. ) ( అంతా ఏడుపు మొహాలు పెట్టి, నిస్సహాయంగా చూస్తారు. )

లక్ష్మి : సార్! మీరు దేవుడిలా వచ్చి నన్ను కాపాడారు. ( చేతులు జోడిస్తుంది. )

[ తెర మెల్లగా జారుతుంది. ] ★

